**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో జరిగిన సిబిఎన్ గ్రాటిట్యూడ్ కన్సర్ట్ అందరి మనసులను తడిమిందని, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి ట్వీట్ చేశారు. ఒక నేత పాలనలో, పాలసీలతో లబ్ధిపొందిన వర్గాలు ఇలా కృతజ్ఞత తెలిపేందుకు వేలాదిగా తరలిరావటం నేటి రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయం అని పేర్కొన్నారు. ఒక నాయకుడిగా చంద్రబాబుకు ఇంతకంటే ఇంకేం కావాలి? అని పేర్కొంటూ దీన్ని మించిన తృప్తి ఇంకేముంటుంది అని అన్నారు.. ఎవరినైనా అరెస్టు చేస్తే వారి అక్రమాలు బయటకు వస్తాయి, కానీ చంద్రబాబును అరెస్టు చేస్తే ఆయన చేసిన అద్భుతాలు బయటకు వచ్చాయి అంటూ పేర్కొన్నారు. కొందరు చంద్రబాబును జైలులో పెట్టామని ఆనందపడుతున్నారని, కానీ ఆయన కోట్ల మంది హృదయాల్లో ఉన్నారని తెలిపారు. వెల కట్టలేని మీ కృతజ్ఞతకు అభినందనలు అంటూ భువనేశ్వరి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.

# ఎంపి గోరంట్ల మాధవ్‌పై ఫిర్యాదు



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై టిడిపి రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సభ్యుడు టి.గంగాధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా వస్తారని, చంద్రబాబు నాయుడు చస్తారు అంటూ ఎంపి గోరంట్ల తన ప్రసంగంలో మాట్లాడటం ఒక వీడియోలో చూసి భయభ్రాంతులకు గురయ్యానని పేర్కొన్నారు. ఎంపి వ్యాఖ్యలు లక్షలాది మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే కాకుండా, భయంభ్రాంతులకు గురిచేసి, రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించాలనుకుంటున్న ఎంపి మాధవ్ చంద్రబాబుపై హత్యకు కుట్ర చేస్తున్నారేమోనని అనుమానంగా ఉందన్నారు. అందుకే ఎంపి గోరంట్ల మాధవ్‌పై ఐపిసి 307 మొదలైన సంబంధిత సెక్షన్లతో ఎఫ్ఐఆర్ నమోదుచేసి, సముచిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో గంగాధర్ ఫిర్యాదు చేశారు. కేవలం ఆయనే కాదు, అలానే చంద్రబాబుపై వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో విచక్షణారహితంగా సంస్కార హీనంగా దుర్భాషలాడుతున్నారని అన్నారు.. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరురు.

# దళితవాడల్లో మీ యాత్ర బస్సులను ఆపండి

### ఆయా వర్గాలు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వ్యాఖ్య



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదల గొంతుకోస్తున్న నిజమైన పెత్తందారు జగన్‌రెడ్డి అని, ఆయన ప్రభుత్వం సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టటం మరోసారి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను నయవంచన చేయటమేనని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య అన్నారు. తనను ఏవర్గం పట్టించుకోవటం లేదని తెలిసే జగన్‌రెడ్డి బస్సుయాత్ర ప్రారంభించారని రామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సామాజిక సాధికార బస్సుయాత్రను మొక్కుబడిగా కొనసాగిస్తూ మంత్రులు చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే బస్సుల్ని దళితవాడల్లోకి తీసుకెళ్లి, దళితులు అడిగే ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలోగానీ, వైఎస్సార్సీలో గానీ, ప్రభుత్వంలోగానీ ఎక్కడా మచ్చుకైనా సమాజిక న్యాయం ఉందా? అంటూ రామయ్య నిలదీశారు. ప్రభుత్వం తలపెట్టిన బస్సుయాత్రను తూతూమంత్రంగా నిర్వహిస్తున్న మంత్రులు బస్సుల్ని ఎక్కడోపెట్టి, డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్ల సాయంతో ప్రజల్ని బస్సులున్న చోటుకి తరలించి, యాత్రను మమ అన్పిస్తోందన్నారు. ఎస్సీలకు ఇది చేశాననే నమ్మకం, ధైర్యం జగన్‌రెడ్డికి ఉంటే ఆ వర్గం నివశించే ప్రాంతంలో సామాజికసాధికార బస్సుల్ని నిలపాలని, అలాగే బిసిలు, మైనారిటీలు నివసించే చోట బస్సుల్ని నిలిపి, అక్కడే మంత్రులు, వైఎస్సార్సీ నేతలు మాట్లాడాలని అన్నారు.

ఎస్సీ స్లబ్‌ప్లాన్ నిధులు రూ. 1,14,000 కోట్లు ఎందుకు దారిమళ్లించారో ఆయా వర్గాలవారు మంత్రులను ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములు 14లక్షల ఎకరాలు ఎందుకు కాజేశారని ఆయా వర్గాలవారు ప్రశ్నిస్తున్నారని రామయ్య పేర్కొన్నారు.

## దేశ ఐక్యతకై పునరంకితమవుదాం

### రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా రైల్వే సిబ్బంది ప్రతిజ్ఞ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత, సమగ్రతలను పటిష్ట పరిచేందుకు ప్రతి ఒక్కరు దేశ ఐక్యతకై పునరంకితం అవుదామని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ మనిష్ అగర్వాల్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు దేశ తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంమంత్రి శాఖ ఉక్కు మనిషిగా ఖ్యాతి గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ ఐక్యతాదినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివాస్) ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్, దేశ ఐక్యతకై జాతీయ సమైక్యత, సమగ్రతలను అవరోధపరిచే కులతత్వం, మతతత్వం, ప్రాంతీయ వాదం, భాషోన్మాదంవంటి రుగ్మతలను విడనాడి, దేశ సార్వభౌమ తత్వానికి సోదరభావంతో కట్టుబడి ఉంటామని రైల్వే సిబ్బం దిచే ప్రతిజ్ఞ చేయించారు.

# వ్యవస్థల్ని మేనేజ్ చేయబట్టే బయట తిరుగుతున్న సిఎం

### బెయిల్‌పై దశాబ్దకాలం పాటు ఎలా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి

### మీడియా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థల్ని మేనేజ్ చేయటంలో జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ నేతలు మంచి దిట్టలని, దేశంలోనే అత్యంత అవినీతిపరుడిగా పేరుపొంది, ఆర్థికనేరగాడిలా ముద్రపడి 16 నెలలు జైలులో ఉన్న సిఎం పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండటమే అందుకు నిదర్శనమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. న్యాయస్థానాలకు కూడ హాజరుకాకుండా తాను ఎలా తప్పించుకుంటున్నారో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. లోకేష్‌పై, టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీ నేతలు ఆపార్టీ పేటిఎం బ్యాచ్, మంత్రులు తమ నాయకుడి తీరుని ఎలా సమర్థించుకుంటున్నారని నిలదీశారు. పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండి న్యాయస్థానాలకు కూడ వెళ్లకుండా జగన్ రెడ్డి బయట ఎలా ఉంటున్నారో, ఎవరిని ఏ పద్ధతుల్లో ప్రలోభపెట్టి, ప్రజల్ని పీడిస్తూ రాజభోగాలు అనుభవిస్తున్నారో వైఎస్సార్సీ పేటియం బ్యాచ్, ఆ పార్టీ శ్రేణులు, మంత్రులు సమాధానం చెప్పాలన్నారు..వ్యవస్థలను మేనేజ్ చేయాల్సిన దుస్థితి టిడిపికి, లోకేష్‌కు పట్టలేదని అధికార పార్టీ గ్రహించాలన్నారు. రూ.43వేల కోట్ల అక్రమాస్తులు కలిగి ఉన్నాడని నిరూపించబడి, 16 నెలలు జైలులోఉండివచ్చిన జగన్ సిఎం కాక ముందు, అయ్యాక ఏళ్ల తరబడి న్యాయ స్థానాల్లో విచారణకు హాజరుకాకుండా బెయిల్‌పై దశాబ్దం పాటు ఎలాఉన్నారో సమాధానం చెప్పాలన్నారు.

బాబాయ్ హత్యకేసులో నిందితులను కాపాడటానికి జగన్‌రెడ్డి వ్యవస్థల్ని మేనేజ్ చేసింది నిజంకాదా? కోడికత్తి కేసులో అమాయకుడైన దళితబిడ్డను బలిపెట్టి, ఆయన తప్పించుకోవటానికి వ్యవస్థల్ని మేనేజ్ చేస్తున్నది నిజంకాదా? అని ప్రశ్నించారు. గాలి జనార్ధన్‌రెడ్డి కోసం న్యాయమూర్తికే లంచం ఆశచూపటం నిజం కాదా? అని ప్రశ్నించారు. పదవీ వ్యామోహం, భయంతోనే మంత్రులు జగన్‌రెడ్డికి వాస్తవాలు చెప్పలేని దుస్థితిలో లోకేష్‌పై, టిడిపిపై నిందలు వేస్తున్నారని అన్నారు. చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ప్రభుత్వం వద్ద ఉంటే, న్యాయస్థానాల్లో కుంటిసాకులు చెబుతూ, తప్పుడు సమాచారమిస్తూ జగన్ అండ్‌కో ఎందుకు తప్పించుకుంటున్నారని ఆయన నిలదీశారు.

కాలయాపన చేస్తూ చంద్రబాబు జైలు నుంచి బయటకు రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని బోండా ఉమా ధ్వజమెత్తారు. నిజంగా చంద్రబాబు అవినీతి చేసి ఉంటే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆయన్ని జైలుకు పంపేవారని, గతంలోనే అధికారులను ప్రలోభపెట్టి, చంద్రబాబుని టిడిపి ప్రభుత్వాన్ని అవినీతిలో ముంచాలని యత్నించి చివరకు జగన్‌రెడ్డి భంగపడ్డారన్నారు.

## ఎన్నికలకు సమాయత్తంకండి

### పిసిసి నూతన కార్యవర్గానికి రుద్రరాజు నిర్ధేశం



**తిరుపతి,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని,వైసిపిప్రభుత్వం అరాచకాలు, అక్రమాలపై క్షేత్రసాయిలో ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలని పిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు నిర్ధేశించారు. పిసిసి నూతన కార్యవర్గంతో సోమవారం విజయవాడలో సమావేశమయ్యారు. తిరుపతి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు హాజరయ్యారు. ఆయనకు పిసిసి గుర్తింపు కార్డును అందజేసి, పార్టీ కండువాకప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం మద్యంమైనింగ్, ఇసుక దోపిడీలు, భూకబ్జాలు. దౌర్జన్యాలపై ప్రజలకు వివరించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న కరువు కష్టాల గురించి ,పంచాయతీలు నిధులు లేమితో ఇబ్బందులుపై ఎక్కడికక్కడ పోరాటాలకు సిద్దం కావాలని రుద్రరాజు పిసిసి శ్రేణులకు నిర్దేశం చేశారు.

# వెయ్యికోట్ల భూకుంభకోణంలో మంత్రి అమర్‌నాథ్!

### పూర్తి విచారణకై సిఎంఓ, డిజిపి, సిఐడి కార్యాలయాల్లో ఫిర్యాదు

### టిడిపి నేత పీలా గోవింద సత్యనారాయణ సవాల్



**అమరావతి, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకాలనీ నిర్మాణం ముసుగులో పేదలకు సెంటు భూమి పట్టాలు ఇస్తున్నామని చెబుతూ, అనకాపల్లి జిల్లాలో స్థానిక వైఎస్సార్సీ ఎమ్మెల్యే, మంత్రి గుడివాడ అమర్నాథ్ రూ.వెయ్యికోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, ఈ కుంభకోణం వెనకున్న ప్రధాన సూత్రధారి సిఎం అయితే, దాన్ని నడిపించింది మంత్రి అమర్నాథ్ అని టిడిపి నేత మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనే నెపంతో, రైతులను భయపెట్టి వారి భూములను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. నాడు భూములు కోల్పోయిన రైతులకు న్యాయంచేయటానికి తాను మూడు నెలలనుంచి స్థానిక అధికారుల చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. అమర్నాథ్ సాగించిన భూకుంభకోణంపై నేడు తాను సిఎంఒలో, డిజిపి కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

పవన్‌కల్యాణ్, చంద్రబాబులను తిట్టటం మానేసి, తక్షణమే మంత్రి అమర్నాద్ ఆయనపై వచ్చిన భూకుంభకోణం ఆరోపణలపై దర్యాప్తు జరిపించమని సిఎంను కోరాలని అన్నారు. ఈ కుంభకోణం గుట్టు తెలుసుకోవటానికి సమాచారహక్కు చట్టం కింద ప్రభుత్వాన్ని వివరాలు అడిగితే, కలెక్టర్ తనవద్ద ఉన్న సమాచారం వెల్లడించకుండా మరో రకమైన సమాచారం ఇచ్చారన్నారు. మొత్తం సమాచారాన్నే ట్యాంపరింగ్ చేశారని అన్నారు.. 1300 ఎకరాలకు పైగా భూమిని ఇళ్లపట్టాల పేరుతో సేకరింపజేసిన గుడివాడ అమర్నాథ్ కోట్ల రూపాయాల ప్రజల సొమ్ముని కాజేశారని దుయ్యబట్టారు. ఈ భూకుంభకోణానికి సంబంధించిన వాస్తవాలు బయటకు రావాలంటే ప్రభుత్వం తక్షణమే సిట్ లేదా సిఐడి ద్వారా దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎక్కడికక్కడ వైఎస్సార్సీ నేతలు, మంత్రులు పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు పైకిచెప్పి లోలోపల వందల కోట్ల రూపాయలు కాజేశారన్నారు.

# తిరుమల సమాచారం



### నవంబర్ 10 నుండి పద్మావతి అమ్మవారి

# కార్తీక బ్రహ్మోత్సవాలు

### 9న అంకురార్పణ, 14న గజవాహనం, 15న గరుడ వాహనం, 18న పంచమీతీర్థం

**తిరుమల, అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 10వతేదీ నుండి 18 వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14నమంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక బ్రహ్మోత్సవాల వాహనసేవల బుక్‌లెట్‌ను సోమవారం ఉదయం తిరుచానూరు పద్మావతిఅమ్మ ఆలయం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్‌తో కలసి ఆవిష్కరించారు. అమ్మవారికి అంగరంగవైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు, ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. నవంబర్ 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. 9వతేదీ గురువారం లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10 గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు.

## పద్మావతి అమ్మవారికి రూ.49లక్షల విలువైన కాసుల హారం

### నేడు కాశీమఠం పీఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి బహుకరణ

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి అలంకరించేందుకు కాసులహారాన్ని కాశీమఠం మఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి తయారుచేయించారు. 49 లక్షలు రూపాయలు విలువైన ఈ కాసుల హారాన్ని సోమవారం ఉదయం తిరుమలకు తీసుకువచ్చారు. శ్రీవారి దర్శనానంతరం ఈ కాసుల హారం బహుకరిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం తిరూచానూరుకు చేరుకుని అమ్మవారికి అందజేస్తున్నట్లు స్వామి తెలిపారు.

## 'దైవనామస్మరణతోనే ప్రజలకు సుఖసంతోషాలు'



**తిరుమల, అక్టోబరు 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగంలో నిత్యం భక్తులు దైవనామస్మరణతోనే సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని కాశీమఠం మఠాధిపతి సామ్యమేంద్రతీర్థస్వామి తెలిపారు. సోమవారం ఉదయం భారీ సంఖ్యలో శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామివారికి టిటిడి అధికారులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేంద్రీయ వ్యవసాయంతో కూరగాయలు, పశుగ్రాసం సరఫరా చేయండి

### - రైతులతో టిటిడి బైబ్యాక్ ఒప్పందం



**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో, సేంద్రీయ విధానంలో పండించిన పంటల కూరగాయలను, పశుగ్రాసాన్ని టిటిడికి సరఫరా చేయాలని ఇఒ ఎవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికోరారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం రైతు సాధికార సంస్థ అధికారులు, ప్రకృతి వ్యవసాయ రైతులతో టిటిడి, జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ హైబ్రిడ్ నేఫియర్ పశుగ్రాసం, కూరగాయలను సరఫరా చేసేందుకు సేంద్రీయ రైతులతో టిటిడి బైబ్యాక్ ఒప్పందం చేసుకుంటామన్నారు. టిటిడి నిర్వహిస్తున్న ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని తిరుపతి, పలమనేరు, నెరబైలు వద్ద కమలయ్యగారిపల్లి గోశాలలకు రోజుకు 30టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందన్నారు.

ఈ పశుగ్రాసాన్ని సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించాలని, టన్నుకు 2వేల రూపాయలుపైగా ధర చెల్లిస్తామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. సంవత్సరం పొడవునా పశుగ్రాసాన్ని, కూరగాయలను టిటిడికి సరఫరా చేసేలా రైతులతో ఒప్పందం చేసుకుంటామన్నారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సేకరిస్తామని, రవాణా ఖర్చులు కూడా టిటిడినే భరిస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం సమతుల్యం దెబ్బతినకుండా ఉండేందుకు రాష్ట్రంలోని పలుగోశాలలను మోడల్ గోశాలలుగా తీర్చిదిద్దేందుకు టిటిడి కృషిచేస్తోందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు తక్కువగా ఉన్నారని, ఈ నేపథ్యంలో టిటిడి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్‌రావు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్లు షణ్ముగం, వాసు, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

### శ్రీవారి దర్శనంలో సికింద్రాబాద్ అభ్యర్థి సంతోష్‌కుమార్



**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు దిశగా సానుకూలత కనిపిస్తోందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్‌కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజల మద్దతు లభించేలా చూడాలని వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులు కోరానన్నారు. అందరూ సంతోషంగా ఉండేందుకు స్వామివారి కరుణాకటాక్షాలు అవసరమని వేడుకున్నట్లు తెలిపారు.

సోమవారం ఉదయం సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్‌కుమార్ తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జంగారెడ్డిగూడెంలో కత్తులతో దాడి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం బుట్టాయగూడెం రోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వెంకటేష్ అనే వ్యక్తిని కత్తులతో పొడిచి చంపిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతుడు పెయింటర్‌గా పోలీసులు గుర్తించారు. పూర్తి వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.












# ఉల్లి కాయగూరలకు గడ్డు కాలం

- విపరీతంగా పెరిగిన ధరలు
- ఉల్లి ఘాటు ఇంకా పెరుగుతుంది
- కిలో 100 దాటే అవకాశం





ప్రభాతవార్త నరసాపురం : కాయగూరల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉల్లిపాయల ధరకు కళ్ళేమే లేదు .వారం రోజుల్లో 100 రూపాయలు దాటే అవకాశం ఎక్కువగా ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు .ఈ ఏడాది ఏప్రిల్ నెల నుండి ఉల్లి ధర నిలకడగా ఉన్న అల్లం పచ్చిమిర్చి ధరలు విపరీతంగా



పెరిగాయి. కిలో అల్లం ఎనిమిది వందలు పచ్చిమిర్చి వెయ్యి రూపాయల వరకు వెళ్లాయి. టమోటా కూడా ఆల్ టైం రికార్డ్ సృష్టించింది. కిలో టమాట 250 రూపాయలు పైనే పలికింది. అవన్నీ కూడా ఇప్పుడు దిగి వచ్చాయి .ప్రస్తుతం ఉల్లి వంకాయలు బీరకాయలు క్యారెట్ ధరలు గాయకంగా ఉన్నాయి. వంకాయలు కిలో 50 రూపాయలు ఉంటే మిగతావి కూడా 50 నుండి 60 70 కూడా పలుకుతున్నాయి. ఓవైపు వర్షాభావం మరోవైపు దసరా కార్తీక మాసం సీజన్లతో కాయగూరలకు డిమాండ్ పెరిగింది. రానున్నది కార్తీక మాసం కావడం స్వాములు పెరగడంతో కాయగూరలకు గిరాకీ ఏర్పడింది. ములక్కాడలు కూడా విపరీతంగా ధర పలుకుతోంది .కొన్ని కాయగూరలు కన్నా రూప్ చంద్ ఫంగస్ వంటి చేపల ధరలు తక్కువగా పలకడం విశేషం .రూప్ చంద్ చేప ధర కిలో 70 రూపాయలు మాత్రమే ఉంది .కొన్ని కాయగూరలు ఇంతకన్నా ఎక్కువ ధర పలకడం విశేషం. వర్షాలు లేకపోవడంతో కాయగూరలు దిగుబడి తగ్గడం అందుకు తగ్గట్టుగా శాఖాహారుల సీజన్ మొదలు కావడం ఒకేసారి జరగడంతో కాయగూరలకు మంచి ధర పలుకుతోంది. అయితే ఈ పెరిగిన ధరలు రైతుకు దక్కుతున్నాయా మధ్యలో బ్రోకర్లు మింగేస్తున్నారా అనేదే అనుమానం.














ఏలూరులో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన - టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ మరియు రాష్ట్ర జనసేన - టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నరసాపురం ప్రభాతవార్త

## స్పందన ఈడా అవార్డు అందుకున్న గోపాల కృష్ణ



.అత్తిలి - అక్టోబర్ 30( ప్రభాత వార్త ) :విద్యారంగంలో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఇచ్చే స్పందన ఈడా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రెండ్ అవార్డును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,స్థానిక వెంకటరాయపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ అందుకున్నారు. ఏలూరులోని అతిథి హోటల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, ఏలూరు డీఈఓ పి. శ్యాంసుందర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. వినూత్న రీతిలో వివిధ రకాల ఎగ్జిబిట్స్ ద్వారా విద్యార్థులు సులువుగా అర్థం చేసుకునేలా గోపాలకృష్ణ బోధిస్తున్నారు. ఇప్పటి వరకు విద్యార్థుల బోధనకుపయోగపడే సుమారు 400 వీడియో ఇ-కంటెంట్ లు రూపొందించారు. ఆయన విద్యారంగంలో చేస్తున్న సేవలకు గుర్తుగా అవార్డుకు ఎంపికయ్యారు. గోపాలకృష్ణ స్పందన ఇదా ఇంటర్నేషనల్ నందు పశ్చిమ గోదావరి ఉపాధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 6 కార్యక్రమాలు నిర్వహించారు. ఏలూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఈదా శ్యామూల్ రెడ్డి, పశ్చిమ గోదావరి కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.


















## ప్రజల ఆరోగ్యానికి రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష ఎమ్మెల్యే తలారి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రజలు ఆరోగ్యానికి రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జి కొత్తపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఫైనాన్షియల్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, మండల కన్వీనర్ ప్రతాప నేని వాసు, జెడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూలు, దాకారపు అగ్గియ్య, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఎస్పై సుదీర్ సిబ్బంది, వైఎస్ఆర్ తిప్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
























## దొమ్మేటి విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి



అత్తిలి - అక్టోబర్ 30( ప్రభాత వార్త ): శెట్టిబలిజ సంఘ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ నవంబర్ 5 న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రారంభిస్తారని రాష్ట్ర శెట్టిబలిజ సంఘ ఉపాధ్యక్షుడు జక్కంశెట్టి సత్య రాజేంద్ర ప్రసాద్ తెలిపారు .అత్తిలి షాదీఖానాలో జరిగిన మండల శెట్టిబలిజ సంఘ సమావేశంలో ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోసు ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య వేంద్ర వెంకట స్వామి తదితరులు పాల్గొంటారని తెలిపారు .విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కేవస్ గట్టు నుండి నాయకులతో బైక్ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. పెద్ద సంఖ్యలో శెట్టిబలిజ సంఘస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చలో అత్తిలి కర పత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కట్టా అయ్యప్ప, బొంతు శ్రీనివాస్ ,పెచ్చెట్టి రామకృష్ణ, బొంతు దానయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన ఇలా...!

నిడమర్రు, అక్టోబరు 30, ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గంలో మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పర్యటించనున్నారని బువ్వనపల్లి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 గంటలకకు ఉంగుటూరు ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు. 10 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధ/లు హాజరు కావాలని కోరారు.















## ఎన్నికల ప్రక్రియ పై అవగాహన ఉండాలి

భీమవరం ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సోమవారం ఎలక్షన్స్, రీ సర్వే మ్యూటేషన్స్, స్వమిత్వ, జగనన్న కాలనీలు గృహ నిర్మాణాలు, స్థలసేకరణ, స్పందన గ్రీవెన్స్, జి ఈ ఆర్, నాడు నేడు వ్యయం, వాలంటీర్ల ఖాళీలు భర్తీ, పిఎం విశ్వామిత్ర రిజిస్ట్రేషన్, పిఎం ఆయుష్మాన్ భవ కార్డులు, రీ సర్వే, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ తదితర అంశాలపై మండలాల వారీగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు పి ప్రశాంతి సమీక్షించారు.

# కొనసాగుతున్న ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్

## సోమవారం ఎఫ్ ఎల్ సి ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,అక్టోబర్ 30 : ప్రభాతవార్త జిల్లాలో :ఈనెల 16 నుంచి ప్రారంభించిన ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో వివిప్యాట్స్ గోడౌన్ లో నిర్వహిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికను అలాగే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది హాజరుపట్టికను కూడా పరిశీలించారు.అలాగే గోడౌన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉండాలని ఎన్నికలు సెక్షన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రక్రియ నవంబర్ 10 వ తేదీ వరకు నిరంతరాయంగా జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి డా. ఆర్.



# "పెద్దాయన" సలహా సూచనలతో మెరుగైన పాలన అందిస్తాం : ఏఎంసీ చైర్మన్ సంపత్

తాడేపల్లిగూడెం,అక్టోబర్30,ప్రభాతవార్త :మా పెద్దాయన, నాకు గురువుగారు అయిన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సలహాలు, సూచనలుతో మెరుగైన పరిపాలన అందించడానికి శాయశక్తుల కృషి చేస్తామని తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన సంపత్ ను స్థానికంగా ఆయన నివాసంలో శనివారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నియమితులైన చోడగిరి చినబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఏ ఉద్దేశ్యంతో అయితే తమ నాయకుడు ఏఎంసీ కమిటీలో అవకాశం కల్పించారో దానిని నెరవేర్చే విధంగా తమ కమిటీ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. మార్కెట్ కమిటీకి ఉండే పరిమితమైన వనరులతోనే రైతాంగానికి, వ్యాపారస్తులకు, అక్కడ పని చేసే కార్మికులకు తాము ఉపయోగపడేలా పని చేస్తామన్నారు. పెద్దాయన, తన గురువుగారైన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సలహాలు, సూచనలతో మెరుగైన పరిపాలన అందించడాఇకి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ ఉద్ఘాటించారు. తనకు ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల డిప్యూటీ సీఎం కొట్టు కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు మాట్లాడుతూ మంత్రి కొట్టు మనసులో తనకు ఇంతటి స్థానం ఉందని తాను ఏనాడూ ఊహించలేదని, వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం తన జీవితంలో మర్చిపోలేను అన్నారు. జీవితాంతం కొట్టుకు రుణపడి ఉంటానని ప్రకటించారు. 2024 ఎన్నికల్లో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొట్టు సత్యనారాయణ ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు ప్రణాళికబద్ధంగా పాటుపడతానని చినబాబు చెప్పారు. ఏఎంసీ



చైర్మన్ సంపత్, ఇతర కమిటీ సభ్యులతో కలిసి సమిష్టిగా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, రైతులకు సేవలు అందించేందుకు నిరంతరం పాటుపడతానని ఆయన తెలియజేసారు.

**అంచలంచెలుగా ఎదిగిన సంపత్ :**

తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిఈ చైర్మన్‌గా నియమితులైన ముప్పిడి సంపత్‌కుమార్ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారు. తాడేపల్లిగూడెం రైరల్ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన సంపత్ స్వతహాగా కాంగ్రెస్ అభిమాని. దీంతో చిన్నతనం నుంచి చదువుకుంటూనే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి పాడుపడేవారు. ఆ విధంగానే 1994 లో తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొట్టు సత్యనారాయణ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఆయన విజయానికి సంపత్ పని చేసారు. ఎన్నికల బూత్ లో ప్రత్యర్థులకు ధీటుగా నిలిచి పనిచేయడం ద్వారా ఆ రోజుల్లోనే కొట్టు దృష్టిని ఆకర్షించారు. అనంతరం 1995 లో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జగన్నాథపురం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్పీటీసీ అభ్యర్థిగా ముప్పిడి సంపత్‌కుమార్ ను కొట్టు సత్యనారాయణ రంగంలోకి దించారు. అంతవరకు ఏలూరు సి.ఆర్.ఆర్. కాలేజీలో హాస్టల్‌లో ఉంటూ చదువుకునే సంపత్ కుమార్ కొట్టు ప్రోత్సాహంత ఎంపీటీసీ గా పోటీ చేసి విజయం సాధించారు. దాంతో తాడేపల్లిగూడెం ఎం.పి.పి. పదవిని అధిరోహించారు. అనంతరం 2000 సంవత్సరంలో మళ్లీ తిరిగి తాడేపల్లిగూడెం మండలం నుంచి కాంగ్రెస్ తరపున జడ్పీటీసీ అభ్యర్థిగా ముప్పిడి సంపత్‌కుమార్ ను కొట్టు బరిలోకి దింపారు. ఆ ఎన్నికల్లోను సంపత్ విజయం సాధించి జడ్పీటీసీ అయ్యారు. అనంతరం ఇటీవల ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గాను మంత్రి కొట్టు సత్యనారాయణ సంపత్‌కు అవకాశం కల్పించారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం రూరల్ మండలం జె.సి.ఎస్. కన్వీనర్ గా సంపత్ కొనసాగుతున్నారు. ఇప్పుడు మళ్లీ తాజాగా డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆశీస్సులతో తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ విధంగా గత మూడు దశాబ్దాలుగా కొట్టు వెంట నడుస్తూ ముందుకు సాగుతున్నారు.

**శుభాకాంక్షలు వెల్లువ :**

తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ముప్పిడి సంపత్ కుమార్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సంపత్ ను ఏఎంసీ చైర్మన్‌గా నియమించినట్లు తెలియగానే శుక్రవారం రాత్రి నుంచి అనేకమంది ఫోన్ల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు. తాడేపల్లిగూడెంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటికి శనివారం ఉదయం నుంచి పలువురు తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి మిఠాయిలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, పలువురు ప్రభుత్వ అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గణపవరం ప్రభాతవార్త అక్టోబర్ 30: గణపవరం మండలం సిహెచ్ అగ్రహారం రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ 2023 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు )హాజరైనారు. ఈ కార్యక్రమంలో వాసు బాబు మాట్లాడుతూ గణపవరం మండలంలోని పండించిన ప్రతి ధాన్యం గింజ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే (కామన్ రకం -2183,గ్రేడ్ ఎ - 2203)కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం రైతులు ఆర్ బి కే ల వద్ద ధాన్యం విక్రయించాలని కోరారు. వ్యవసాయ శాఖ వారు ఇప్పటికే పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసి ఈక్రాప్ లిస్టులను రైతు భరోసా కేంద్రంలో ఉంచడం జరిగింది. ఈ లిస్టులలో ఏమైనా తప్పిదములు ఉన్నచో సంబంధిత రైతు భరోసా సిబ్బందికి తెలియజేయాలన్నారు ఈ క్రాప్ చేయించుకున్న రైతులు వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడానికి వీలవుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతుల కల్లాల నుండే ధాన్యం సేకరించి వారికి ప్రభుత్వం మద్దతు ధర అందించడంలో ఈ ప్రభుత్వం సఫలీకృతం అయిందన్నారు. ప్రభుత్వం వారు రైతుల యొక్క కష్టాలను చూసి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మద్దతు ధర క్వింటాకు 143 రూపాయిలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పెంచడం జరిగింది. ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించడం ద్వారా రైతులకు అత్యంతచేరువయ్యిందన్నారు.గతంలో మండలానికి నాలుగు ఐదు దాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రభుత్వం వారు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు ప్రతి గ్రామంలోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. డిఎం సివిల్ సప్లై శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు వాహనాలక జిపిఎస్ ఫిక్స్ చేయవలసి ఉంటుందన్నారు అలాగే ఎఫ్ టి ఓ జనరేషన్ చేసేటప్పుడు రైతులు తమ యొక్క వేలిముద్రలు వేసిన యెడల త్వరితగతిన ధాన్యం సొమ్మును రైతు ఖాతాలో జమ చేస్తామన్నారు. అలాగే మండలంలోని ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ గతంలో బాగా పని చేశారని అభినందించారు. అదేవిధంగా ఈ సీజన్ కూడా అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజిని, ఆర్డిఓ శ్రీనివాసుల రాజు జెడ్పిటిసి సోమలక్ష్మి ,మండల వైయస్సార్సీపి పార్టీ ప్రెసిడెంట్ దండు రాము,మండల వైయస్సార్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పూసలపాటి వెంకటేశ్వరరావు,తాడేపల్లిగూడెం ఏ డి ఏ మురళీకృష్ణ ,సర్పంచ్ చుక్కా అప్పారావు ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొరుపోలు పెద్ద అప్పారావు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్, మండల పరిషత్ అధికారి జ్యోతిర్మయి తాసిల్దార్ లక్ష్మీ,సొసైటీ సెక్రటరీ లు,రైస్ మిల్లర్లు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# దాతల సహకారంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం

నూజివీడు అక్టోబరు 30ప్రభాతవార్త: దాతల సహకారంతో 16 లక్షలు వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లు ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు గ్రామస్తులు,సర్పంచ్,ఎంపీటీసీ, సచివాలయ సిబ్బంది,వాలంటీర్ల సమక్షంలో ప్రారంభించిన దాతలు.భానుమతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత గోగినేని విజయ్ గోపాల్ సహకారంతో 12 లక్షల రూపాయల వ్యయంతో ప్రకాశం రోడ్డు సీసీ కల్వర్టు నుండి దళితవాడ రోడ్డు వరకు,మూడో వార్డు సభ్యురాలు పలగాని. రాణి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు సహకారంతో నాలుగు లక్షల వ్యయంతో దళితవాడ అప్రోచ్ రోడ్ నుండి కంచర్ల రామారావు ఇంటి వరకు నూతన సిసి రోడ్లు వేసి నేడు ప్రారంభించారు.అనంతరం భానుమతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయంగా ముందుకు వెళ్తానని గ్రామానికి తన వంతు సహకారం ఎప్పుడూ అందిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రముఖులు మాట్లాడుతూ గోగినేని విజయ్ గోపాల్ ఎంతో సేవా దృక్పధం గల వారిని తన వ్యాపారాల్లో వచ్చిన లాభాల్లో కొంతమేరకు గ్రామంలోని అభివృద్ధికి కేటాయిస్తున్నారని పాఠశాల అభివృద్ధిలో తన పాత్ర కీలకమని అదే విధంగా గ్రామంలో



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలం ఇచ్చారని ఆయన సేవలను కొనియాడారు..

# దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో ప్రత్యేకమైన చొరవచూపిన అధికారులను అభినందించిన కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో జగనన్నకు చెబుదాం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో చొరవచూపిన వారిని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందనలో పరిష్కరింపబడిన 16 మంది దివ్యాంగుల అర్జీలకు గాను ఉపకరణాలను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణితో కలిసి దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం%--%స్పందనలో అందిన అర్జీల పరిష్కారంలో అత్యంత శ్రద్ధచూపిన వారిని అభినందించడంతో పాటు సంబంధిత అర్జీదారులకు ఆయా పరిష్కార పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో భాగంగా లాప్ టాప్ లు నలుగురికి, ట్రై సైకిళ్లు 5 గురికి, టచ్ ఫోన్ ఒకరికి, వీల్ చైర్స్ ముగ్గురికి, హియరింగ్ మిషన్లు ఇద్దరికి, ఊతకర్ర ఒకరికి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల అర్జీల విషయంలో ప్రత్యేక చొరవతీసుకున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమశాఖ ఉప సంచాలకులు జిసిహెచ్ ప్రభాకర్ , జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కెఎస్ఎస్.సుబ్బారావు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పశ్చిమలో సమిష్టి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతాం : నక్కా ఆనందబాబు

## -టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో నేతలు వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు రాబోయే ఎన్నికల్లో వైసిపి రాక్షస పాలనను అంతమొందించేందుకు టిడిపి జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేసుకుని ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతామని టిడిపి మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే ప్రజా కార్యక్రమాలను జనసేన నాయకులు సమన్వయపరచుకుంటూ పెద్ద ఎత్తున చేపడతామన్నారు. సోమవారం ఏలూరులోని గ్రాండ్ క్రిష్ణ ఫంక్షన్ హాల్ లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైసిపి విధానాలను ఎండగట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగడం, చంద్రబాబు అరెస్టుపై చేపట్టబోయే కార్యక్రమాలు, నియోజవర్గాల్లో పార్టీ వ్యూహరచనలు, క్షేత్రస్థాయిలో పార్టీల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై టిడిపి, జనసేన ముఖ్య నేతలు చర్చించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నేత నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జనసేన పార్టీ సమన్వయంతో ఉమ్మడి కార్యచరణ రూపొందించేందుకు నిర్ణయించుకున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ నిరంకుశ పాలనకు స్వస్తి పలికేందుకు జనసైనికులతో కలిసి ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వివరించడం జరుగుతుందన్నారు. వైసిపి పాలనపై వ్యతిరేకత వ్యక్తం అవుతూ టిడిపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని కుట్రపూరితంగా టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. చంద్రబాబు గత 52 రోజులుగా జైల్లో ఉంటున్నప్పటికీ నేటికీ ఆయనపై మోపిన అవినీతి ఆరోపణలను జగన్ ప్రభుత్వం నిరూపించలేకపోయిందని విమర్శించారు. గతంలో సీఎం జగన్ పై సిబిఐ 12 చార్జి షీట్లు నమోదు చేసి సాక్ష్యదారాలను కోర్టులో నమోదు చేస్తే స్కిల్ కుంభకోణంలో 37వ వ్యక్తిగా చేర్చిన చంద్రబాబుపై నేటికీ ఎటువంటి అవినీతి నిరూపించలేక చంద్రబాబును కావాలనే ఇబ్బందులకు గురి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో ప్రధానమంత్రి మోడీ అమలు చేసిన స్కిల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా రాష్ట్రంలో



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి అధికారులను గుజరాత్ కు పంపడంతో పాటు ఆ స్కిల్ డెవలప్మెంట్ స్కీంపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత ఏపీలో అమలు చేసి తద్వారా 2 లక్షల 40 వేల మందికి టిడిపి హయాంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని వివరించారు. అయితే చంద్రబాబును కావాలనే కక్షపూరిత ధోరణిలో అరెస్టు చేయడాన్ని ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లోని తెలుగు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. సీఎం జగన్ వ్యవస్థలను తన ఆధీనంలోకి తీసుకొని పరిపాలన అడ్డగోలుగా శాసిస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్టుపై శాంతియుతంగా చేస్తున్న ర్యాలీలను సైతం వైసీపీ అడ్డుకొని చంద్రబాబు కేసును ముందుకు సాగనివ్వడం లేదని విమర్శించారు. జనసేన మీడియా సలహాదారు అజయ్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపి పార్టీతో సమన్వయపరచుకుంటూ భవిష్యత్తు కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఇందుకోసం ఈ సమన్వయ కమిటీ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గాల్లో టిడిపి జనసేన పార్టీలు నేతలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి క్షేత్రస్థాయిలో పార్టీల బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ విలేకరి సమావేశంలో మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, కేఎస్.జవహర్, పీతల సుజాత, మాజీ ఎంపీలు మాగంటి బాబు, తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు గన్ని



వీరాంజనేయులు, నిమ్మల రామానాయుడు, చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ, బూరుగుపల్లి శేషారావు, గంటా మురళి, కలవపూడి శివ రామరాజు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బడేటి చంటి, టిడిపి మాజీ ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్, రెడ్డి అప్పలనాయుడు, ఘంటసాల వెంకటలక్ష్మి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 15 అసెంబ్లీల టిడిపి, జనసేన నియోజకవర్గం ఇన్చార్జిలు, ముఖ్య నేతలు

# రాష్ట్రస్థాయి పోటీలకు గణపవరం విద్యార్థులు ఎంపిక



గణపవరం ప్రభాతవార్త అక్టోబర్ 30: రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గణపవరం జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం పద్మావతి తెలిపారు. శనివారం గణపవరం హై స్కూల్ లో నిర్వహించిన పోటీలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023-24 సంవత్సరానికి, యు-14 , యు-17 విభాగాల్లో బాలబాలికులకు సాఫ్ట్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. నవంబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు పిఠాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనటానికి అర్హత సాధించినట్లు తెలిపారు. గణపవరం హైస్కూల్ నుండి పదిమంది బాలురు, ఎనిమిది మంది బాలికలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన పిడి పద్మావతిని ఎంఈఓలు పుచ్చల శేషు, జి బాలయ్య, హెచ్ఎం ఎంఎస్ వివన్ మూర్తి, దేవదాసు మాస్టారు, స్కూల్ సిబ్బంది అభినందించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.. ఆర్డీవో దాసి రాజు

భీమవరం అక్టోబర్ 30ప్రభాతవార్త : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఆటలకు వయసుతో పనిలేదని ఆర్డీవో దాసి రాజు అన్నారు. భీమవరం లూథరన్ హైస్కూల్లో ఏపీ బహుజన జేఏసి 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలను ఆర్డీవో ప్రారంభించి మాట్లాడారు. వార్షికోత్సవం సందర్భంగా జేఏసి సభ్యులు ఐకమత్యంతో వివిధ రకాల క్రీడలను ఏర్పాటు చేసుకుని ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. గౌరవాధ్యక్షులు కాటం స్టాన్లీ రాజు, జెఏసి అధ్యక్షులు కొనా జోసఫ్, తాళ్లూరి మధు మాట్లాడుతూ పురుషులకు క్రికెట్, కబడ్డి, కోకో, మహిళలకు మ్యాజిక్ చైర్స్ పోటీలను నిర్వహించామని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఈది



రవికుమార్, కోనా రంజిత్, బిరుదుగడ్డ రమేష్ బాబు, మాజీ కౌన్సిలర్ పాలవెల్లి మంగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగవంతం చేయండి : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలనీ 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సోమవారం ప్రాధాన్యతా భవనాల నిర్మాణ ప్రగతి,నాడు-నేడు, గృహనిర్మాణం, జల్ జీవన్ మిషన్, గ్రామీణ ఉపాధి హామీ పథకం, తదితర కార్యక్రమాల అమలును సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాధాన్యతా భవనాల నిర్మాణ లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలు, ఆర్బీకే, వెల్ నెస్ కేంద్రాల భవనాలను 15 రోజులకు 100 భవనాల చొప్పున నిర్మాణాలు పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ప్రాధాన్యతా భవనాలలో చాలా భవన నిర్మాణాలలో ఫినిషింగ్ పనులు తప్ప మిగిలిన పనులు పూర్తి అయ్యాయని, అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయము చేసుకుని వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తి అయిన ప్రాధాన్యతా భవనాలను సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పూర్తి ఐన పనులకు సంబంధించి బిల్లులను ఆన్లైన్ లో అప్లోడ్ చేసే విషయంలో అలసత్వం వహించే ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ పనులపై



సమీక్షిసన్తూ ప్రస్తుతం నిర్మాణ పనులకు అనుకూలముగా ఉన్నందున ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని జగనన్న లేఔట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జగనన్న కాలనీలలో ఏర్పాటు చేసే సోక్ పిట్స్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారావు, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈలు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, డ్వామా పీడీ రాము, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదలు, బిపిఎల్ మహిళలు "పిఎం ఉజ్వల యోజన"కు అర్హులే : కలెక్టర్ వెంకటేష్

## -దేశవ్యాప్తంగా గతంలో 7 కోట్ల మందికి ఇప్పుడు ఈ పథకం ద్వారా 70 లక్షల కనెక్షన్లు జారీ.

ప్రభాతవార్త-ఏలూరు : దేశవ్యాప్తంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజనకు పేద ప్రజలు మరియు దారిద్రరేఖకు దిగువన ఉన్న మహిళలందరూ అర్హులేనని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. భారత పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ కట్టెలు, బొగ్గు, ఆవుపేడ మొదలైన సాంప్రదాయ వంట ఇంధనాలను ఉపయోగించే గ్రామీణ మరియు నిరాశ్రయులైన కుటుంబాలకు ఎల్పీజీ వంటి స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన' (పీఎంయూవై)ని ఒక ప్రధాన పథకంగా ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా జిల్లా సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వెంకటేష్ జెసి బి.లావణ్య వేణితో కలిసి అర్హులైన లబ్దిదారులకు ఉచితముగా 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన' క్రింద గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఉజ్వల 2.0 కింద కనెక్షన్ పొందేందుకు అర్హత ప్రమాణాల నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే దరఖాస్తుదారు (మహిళ మాత్రమే) తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండి ఉండాలని, అదేవిధంగా ఒకే ఇంటిలో ఓఎంసి లేదా ఏ ఇతర ఎల్పిజి కనెక్షన్ పొంది ఉండకూడదన్నారు. వయోజన (స్త్రీ, ఎస్సీ, ఎస్టీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబిసి), అంత్యోదయ అన్న యోజన (ఏఏవై), టీ, ఎక్స్-టీ గార్డెన్ తెగలు, అటవీ నివాసులు, నివసించే ప్రజలు, ద్వీపాలు మరియు నదీ ద్వీపాలు, ఎస్ఈసీసీ గృహాలు (ఏహెచ్ ఎల్ టిఐఎన్) లేదా 14-పాయింట్ డిక్లరేషన్ ప్రకారం ఏదైనా పేద గృహం క్రింద నమోదు చేయబడి ఉండాలన్నారు. అలాగే (కేవైసి) ఒకవేళ దరఖాస్తుదారు ఆధార్‌లో 'పేర్కొన్న చిరునామాలోనే (అస్సాం మరియు మేఘాలయకు తప్పనిసరి కాదు) నివాసం ఉన్నట్లయితే గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువుగా దరఖాస్తుదారు యొక్క ఆధార్ కార్డ్, దరఖాస్తు చేసుకుంటున్న రాష్ట్రం/ఇతర రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డ్, అనుబంధం (వలస దరఖాస్తుదారుల కోసం) ప్రకారం కుటుంబ కూర్పు/స్వీయ-డిక్లరేషన్ ధృవీకరించే పత్రం, డాక్యుమెంట్‌లో కనిపించే లబ్దిదారు మరియు వయోజన కుటుంబ సభ్యుల ఆధార్, బ్యాంక్ ఖాతా సంఖ్య మరియు



ఐఎఫ్‌ఎస్ సి, కుటుంబం యొక్క స్థితికి మద్దతు ఇవ్వడానికి అనుబంధ క్లెయిమ్ దరఖాస్తుదారులు డిస్ట్రిబ్యూటర్ వద్ద దరఖాస్తును సమర్పించడం ద్వారా లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అభ్యర్థనను సమర్పించడం ద్వారా తనకు నచ్చిన ఏదైనా పంపిణీదారునికి దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, హెచ్‌పిసిఎల్ ఏరియా సేల్స్ మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కురువృద్ధుడు మందపల్లి లక్ష్మయ్య మృతి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారనెడ్డిగూడెంకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మందపల్లి లక్ష్మయ్య (78) సోమవారం అనారోగ్యంతో ఆయన స్వగృహంలో మృతి చెందారు. సీపీఐ పార్టీలో రాజకీయ జీవితం ప్రారంభించి, అనంతరం సీపీఎం పార్టీలో చేరి సుదీర్ఘ కాలం పనిచేశారు. అనంతరం లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ టీడీపీలో కొంతకాలం పనిచేసిన తర్వాత 1999లో తెలుగుదేశం పార్టీలో చేరి టీడీపీ అనుబంధ సంఘమైన టీఎన్‌టీయుసీ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా టీఎన్‌టీయుసీ ప్రధాన కార్యదర్శిగా ఉఆన్నరు. రజక జన సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు కలరు. లక్ష్మయ్య మృతికి జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, టీడీసీ సీనియర్ నాయకులు షేక్ ముస్తఫా తదితరులు సంతాపం ప్రకటించారు.

# విద్యార్థులతో గడ్డి పీకిస్తున్న ఉపాధ్యాయులు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో గడ్డి పీకిస్తున్న ఉపాధ్యాయుల సమాచారం మీడియాకు తెలిసింది. అమ్మ ఒడి నుంచి ప్రతీ విద్యార్థి నుంచి 1500 నుంచి రెండు వేల రూపాయల వరకు స్కూల్ మెయింటెనెన్స్‌కు తీసుకొంటున్నప్పటికీ విద్యార్థులతో గడ్డి పీకించడం ఏమిటో ? అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. స్కూలు మెయింటెనెన్స్‌కు తీసుకుంటున్న ఆ రెండు వేల రూపాయలు ఎవరికి జీతాలు ఇస్తున్నారో తెలియడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై హైస్కూలు



ప్రధానోపాధ్యాయుడిని ప్రభాతవార్త వివరణ కోసం ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు.

# వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు మించిన వారు లేరు : మంత్రి కారుమూరి విమర్శ

## -చంద్రబాబుకు బయలు రాకుండా అడ్డుకోవాల్సిన అవసరం వైసీపీకి లేదు
## -గోపన్నపాలెంలో జరిగిన సామాజిక బస్సు యాత్రకు అనూహ్యస్పందన



ప్రభాతవార్త-ఏలూరు : వెన్నుపోటు రాజకీయాలు చేసి దొడ్డిదారిన పార్టీని పదవులను పొందడంలో చంద్రబాబు నాయుడుని మించిన వారు మరొకరు లేరని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు విమర్శించారు. చంద్రబాబు హయాంలో కేవలం 36 వేల కోట్లు మాత్రమే సంక్షేమ రుణాలుగా అందిస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లోనే ఏకంగా 1 లక్ష 38 వేల కోట్లు మహిళల ఆర్థిక పురోభివృద్ధికి వివిధ సంక్షేమ రణాలుగా అందజేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పాలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైకాపా ప్రభుత్వానికి స్కిల్ స్కాంలో జైల్లో ఉన్న చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సోమవారం సామాజిక సాధికార యాత్రలో భాగంగా ఏలూరుకు విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎస్ప్పీ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వ్యవస్థలను మేనేజ్ చేశాడనే అబద్దపు ప్రచారం చేస్తున్నారని, అయితే వ్యవస్థలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని అన్నారు. ఎన్టీఆర్ ని అసెంబ్లీలో మాట్లాడనివ్వకుండా మేనేజ్ చేసి, బయట పార్టీలో కూడా ఇతరులను మేనేజ్ చేసి దొడ్డిదారిన ముఖ్యమంత్రి ఆయ్యాడన్నారు. చంద్రబాబుకు బెయిల్ రాకుండా మేనేజ్ చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని, అతను సత్యవంతుడు, నిర్దోషి అయితే ఎప్పుడో బయటకు వచ్చేవాడన్నారు. స్కిల్ స్కాంలో 13 సంతకాలు చేశాడని స్పష్టమైన ఆధారులుంటే హైకోర్టు, సుప్రీంకోర్టులు మాత్రం ఏమి చేయగలవన్నారు. 150 మంది లాయర్లను కోట్లాది రూపాయలు వెచ్చించి పెట్టుకున్నా ఫలితం లేకపోయిందని ఎద్దేవా చేశారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా లోకేష్, భువనేశ్వరి చంద్రబాబు మోసపూరిత విధానాలను కొనసాగిస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కేవలం రూ.36 వేల కోట్లు మాత్రమే వివిధ వర్గాలకు తిరిగి చెల్లించాల్సిన రుణాలుగా అందచేస్తే తమ ప్రభుత్వం లక్షా 38 వేల కోట్ల రూపాయాలను ఆయా వర్గాలకు రుణాలుగా అందచేశామన్నారు. అప్పట్లో ఇస్త్రీ పెట్టె, కత్తెర ఇచ్చినా గొప్పగా ప్రచారం చేసుకున్నారని, ప్రస్తుతం తన నియోజకవర్గంలోనే అనేక మంది బస్సులను ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన నడుపు కుంటున్నారన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజలను తనను నమ్ముకున్న వారిని మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎసీల ప్రభుత్వమే నడుస్తోందని, ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో తమ పిల్లలకు చదువులు అందేవి కావని, ఇప్పుడు ఇంగ్లీష్ మీడియం చదువులు అందుతున్నాయని చంద్రబాబుకు, జగనన్నకు తేడా అదేనని గమనించాలన్నారు. ఎస్సీ, కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్లకు సంబంధించిన ఒక్క పైసా కూడా వృథాకాకుండా తమవాళ్ళకి సంక్షేమ ఫలాల రూపంలో అందుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష 36 వేల కోట్ల రుణాల్లో రాజ్యాంగ బద్దంగా మాకు ఎంత డబ్బు రావాలో అంతకంటే మించి అంటే తమకు 16 శాతం రావాల్సి ఉండగా 24 శాతం వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో తమకు రావాల్సిన డబ్బు కోట్లాదిగా అన్యాక్రాంతమయిందనే విషయం అందరికీ తెలుసునన్నారు. చంద్రబాబు సమయంలో ఎస్సీ,ఎస్టీటీలకు సంబంధించిన అనేక పథకాలు అర్హులకు అందకుండా అన్యాక్రాంత మయ్యాయన్నారు. విదేశీ విద్య, కళ్యాణ మస్తు పథకాలు ఆపివేశారనడం సరికాదని, ఆయా పథకాలు అంతకంటే గొప్పగా అమలు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడం కొత్తేమీ కాదని,



సొంత మామనే మెసం చేసి ముఖ్యమంత్రి పదవిని అన్యాయంగా ఎలా పొందాడో అందరూ చూశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వమా, ప్రస్తుత ప్రభుత్వం హయంలోనా ఎస్సీ.ఎస్టీ, మైనారిటీ వర్గాలకు మేలు జరిగిందో ప్రజలు గుర్తించాలన్నారు. ప్రతి పేద ఇంటికీ నేడు ప్రభుత్వ పథకం అందుతుందోన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ జగన్తోనే ప్రయాణిస్తానన్నారు. దెందులూరు నియోజకవర్గంలో అబ్బయ్య చౌదరిని గతంలో కంటే అధిక మెజారిటీతో గెలిపించి మంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఇది పెత్తందారులకు పేదవారికి జరుగుతున్న యుద్ధమని, ప్రస్తుత సామాజిక పరిస్థితులు ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్ర చేపట్టామన్నారు. తన నియోజకవర్గంలో రూ.2800 కోట్ల రూపాయాలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న వారందరికీ మంచి జరిగితేనే ఓటు వేయమని ధైర్యంగా ఆడుగుతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ వెంకటరమణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, కొల్లేరు నేతలు పాల్గొన్నారు. అనంతరం సామాజిక బస్సు యాత్ర పెదవేగి మండలం సోమవరప్పాడు గ్రామం నుండి ర్యాలీగా వేలాది మందితో బయలుదేరి గోపన్నపాలెంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభాస్థలికి చేరుకుంది. ఈ సభలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, రవాణా శాఖ మంత్రి పినిప విశ్వరూప్ లతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పట్టణ మధ్యలో బాణాసంచా దుకాణాలు వద్దు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని 24వ వార్డులోని రాములమ్మ చెలక సమీపంలో పట్టణ మధ్యస్తంలో రాబోయే దీపావళికి బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతినివ్వొద్దని కోరుతూ సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు దొంతు మాధవ్, లోకవరపు వెంకటేశ్వరరావు (ఎల్‌వీఆర్)లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. 24వ వార్డులోని రాములమ్మ చెలక అనే ప్రాంతంగా పిలువబడే ఈ ప్రాంతం పరిసరాలన్నీ అధికంగా గృహ సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, కళ్యాణ మండపం, సినిమా హాళ్ళతో పాటు పలు వ్యాపార సంస్థలు ఉన్నాయని, వీటికి అతి సమీపంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే తీవ్ర నష్టం వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు అధికారులకు వినతి పత్రాలు సమర్పించి, విజ్ఞప్తి చేశారు. ఈ ఇరువురు కౌన్సిలర్లు స్థానిక ఆర్డీవో అద్దయ్యకు, తహసీల్దార్ స్లీవ జోజి, ఫైర్ ఆఫీసర్‌కు, మున్సిపల్ కమిషనర్



డాక్టర్ పి.భవానీప్రసాద్‌లకు వినతి పత్రాలు అందజేశామని వారు ప్రభాతవార్తకు తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మిల దృష్టికి ఈ దుకాణాలకు ఈ ప్రాంతంలో అనుమతినివ్వకుండా పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయించాలని కోరామని తెలిపారు. ఈ ప్రదేశంలో భవానీలతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ వైర్లు కూడా ఉన్నాయని వారు తెలిపారు. వీరి విజ్ఞప్తి పై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో...!

# వైకాపా సాగునీరు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

పోడూరు,అక్టోబర్ 30, ప్రభాత వార్త : సార్వా పంటకూ సాగు నీరు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇదని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోడూరు మండలం పెనుమదంలో నీరు అందక నెర్రెలు తీసిన వరి చేలను ఆదివారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండ గడుతూ పంట చేలో వాలీబాల్ ఆడి వినూత్న నిరసన తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోని యలమంచిలి, పాలకొల్లు, పోడూరు మండలాల్లో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. పంట చిరు పొట్ట దశలో ఉందని, సాగు నీరు అందకపోతే ఎందుకూ పనికి రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి దుబ్బులను తలపై పెట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ వరి చేలకు నీరందించక పోతే జలవనరుల శాఖ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో పంట కాలువల్లో తట్ట మట్టి తీయలేదని, గుర్రపు డెక్క, కర్ర నాచు వంటివి తొలగించింది లేదన్నారు. లాకులకు గ్రీజు, ఎత్తిపోతల పథకాల్లో



# బాధిత కుటుంబాలకు మానవత సాయం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్నపాలెం గ్రామానికి చెందిన గుళ్ళ మంగరాజు సెంటరింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనం నుంచి పడి దుర్మరణం చెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను , రూ.వెయ్యి నగదును మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం అందజేశారు. అలాగే, ఇదే గ్రామానికి చెందిన దాసరి నాగేశ్వరరావు పిడుగు పాటుకు మృతి చెందడంతో వారి కుటుంబానికి నెల వారీ సరుకులు, రూ.వెయ్యి నగదును, దివ్యాంగుడైన నల్లంటి నాగరాజు భార్య తేలు కుట్టి మృతి చెందడంతో అతనికి 15 కిలోల బియ్యం, రూ.500లు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు దల్లి కేదారేశ్వరరెడ్డి, కార్యదర్శి గద్దె సత్యనారాయణ, కోశాధికారి ఇమ్మంది మాధవరావు, మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు, తడికమళ్ళ గోపాలరావు, ఎలికే తాతారావు, జిల్లా కన్వీనర్ త్రిపుర సుందరి, ఆకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వైకాపా ప్రభుత్వం

## కొల్లేరులో ప్రతీ కుటుంబం నవ్వుతూ జీవిస్తోంది : కొల్లేరు ప్రజల ప్రతినిధి

ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగాల్లో మగ్గిపోతున్న 10110 కుటుంబాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారని కాంట్రాక్టు ఉద్యోగుల ప్రతినిధి, పెదవేగి పీహెచ్సీ హెల్త్ అసిస్టెంట్ కె. రామకృష్ణ పట్టలేని ఆనందంతో చెప్పారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా ఏలూరు విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు టీవల రెగ్యులర్ అయిన కాంట్రాక్టు ఉద్యోగులు, కొల్లేరు ప్రజల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 2003వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు అనే పదాన్ని కొత్తగా కనిపెట్టి పేదవాడి బతుకులను చిద్రం చేశాడన్నారు. అర్హత ఉన్నా కాంట్రాక్టు ఉద్యోగులుగా అరకొర జీతాలతో విలువ లేని జీవితాలను గడిపేలా చంద్రబాబు తమను నిర్వీర్యం చేసి 20 ఏళ్ళు పాటు తమతో ఊడిగం చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ ప్రభుత్వం వచ్చే వరకూ తమ జీవితాలు కడు దీనంగా ఉండేవని, ఆయన వచ్చిన తరువాత 101 పద్దు ద్వారా జీతాలు చెల్లించేలా జీఓ జారీ చేయడంతో అప్పటి వరకూ తమకు ఆరు నెలల పాటు జీతాలు అందని పరిస్థితి నుంచి ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జీతాలు అందుకునే స్థాయికి చేరామని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తమను రెగ్యులర్ చేయాలని వైయస్సార్ తనయుడు సీఎం జగన్ ను కోరగా తమ ఆవేదనను అర్థం చేసుకుని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారన్నారు. కొల్లేరు ప్రజల ప్రతినిధిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో ప్రస్తుతం కొల్లేరు ప్రజలంతా ఆనందంతో జీవిస్తున్నారని స్పష్టం చేశారు. 1999లో కొల్లేరుకు వ్యతిరేకంగా వచ్చిన జీఓను ఆపాలని ఎంతగా ప్రయత్నించినా కుదరలేదన్నారు. కొల్లేరు ప్రజలకు ప్రస్తుతం మూడు నెలలే పని ఉంటోందని, మిగిలిన సమయంలో ఇతర పనులకు వెళ్ళాల్సి వస్తోందన్నారు. గతంలో కొల్లేరు ప్రజలు ఎన్నో ప్రభుత్వాలను చూశారని, దివంగ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు అడుగులు వేస్తే ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి జగన్ ఎన్నో అడుగులు వేసి కొల్లేరు ప్రజలకు అండగా ఉంటున్నారన్నారు. గడప గడపనకు కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటికే నేరుగా వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కొల్లేటి సంఘం ప్రతినిధి మండల కొండలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కొల్లేటికి పూర్తి న్యాయం చేశారన్నారు. జన్మభూమి కమిటీల నుంచి తమకు విముక్తి కల్పించారని సంతృప్తి వ్యక్తం చేశారు. జీఓ 110తో తమ జీవితాలు శిదిలమయ్యాయని, 2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి తమకు హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చాలని, కాంటూరును 5 నుంచి మూడుకు కుదించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు జరుగుతున్న మేలుకు ఇది నాంది మాత్రమేనని, జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే కొల్లేరు రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ



మాట్లాడుతూ త్వరలోనే కొల్లేరు ప్రజలకు శాశ్వత భూహక్కులు కల్పించి భూరక్షణకు జగన్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. కొల్లేరులో 20 సంవత్సరాల కాలం కన్నా ఎక్కువ కాలం అనుభవంలో ఉన్న భూమిని అనుభవదారునికి శాశ్వత పట్టాలిస్తారన్నారు. 2014లో గెలిచే అవకాశం ఉండడంతో తనను బయటకు గెంటి తమ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి కైకలూరు అసెంబ్లీ స్థానంలో నిలబెట్టే అవకాశం కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లేరు ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్ కొల్లేరుకు చెందిన తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని తెలిపారు. సబిడీ రుణాలు అందాలంటే గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల వారికి సబ్సిడీ మొత్తం ఇచ్చివేయాల్సి వచ్చేదని, ఇప్పుడు నేరుగా అర్హులకే నూరు శాతం రుణాలు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి క్యాబినెట్లో 85 మంది మంత్రులుంటే వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీల ప్రతినిధులు 17 మంది మంత్రులుగా అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. దెందులూరు ఎమ్మెల్యే కోటారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి కొల్లేరులోని పలు గ్రామాల్లో 20 ఎకరాలు చొప్పున సేకరించామని, ప్రతీ ఒక్కరికీ ఇళ్ళ స్థలం అందుతుందన్నారు. కొల్లేరు ప్రాంత అభివృద్ధికి తాను ముఖ్యమంత్రి జగన్ కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# సామాజిక సంక్షేమ పింఛన్లు ఇంకా పెంచాలి

భీమవరం అక్టోబర్ 30 ప్రభాతవార్త :వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, ఒంటరి మహిళలకు ఇస్తున్న సామాజిక సంక్షేమ పింఛన్లను 6,000 పెంచాలని, విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చే పింఛన్లు 7,000 రూపాయలకు పెంచాలని, సామాజిక సంక్షేమ పింఛన్లకు అర్హత వయస్సు ఏభై ఏళ్ళు కు తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సామాజిక పెన్షనర్ల జిల్లా సదస్సు వీరమ్మ చెరువు పార్కు (బివి రాజు పార్క్) వద్ద అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో నామన వెంకటేశ్వరరావు అద్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ముప్పాళ్ల మాట్లాడుతూ నాడు సిపిఐ జాతీయ స్థాయిలో చేసిన పోరాటాల ఫలితంగా ఇందిరాగాంధీ సామాజిక పింఛన్లను అమలు చేశారని నాడు 25 రూపాయలు ఇచ్చిన పింఛన్ నేటికి 3,000 వేల రూపాయలకు చేరిందని వృద్దాప్యంలో వీరి మందుల ఖర్చులే 5,000 రూపాయలు దాటిపోతుందని వాళ్లేమి తింటారని ఇది ఎంత మాత్రం చాలదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అడక్కుండానే హామీలిస్తున్న రాజకీయ పార్టీలు 28 విభాగాల్లో ఇస్తున్న సామాజిక సంక్షేమ పింఛనుదారులకు ఎంత పెంచుతారో స్పష్టత ఇవ్వాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్స్, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రత్యేక ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని, రాష్ట్ర జనాభాలో 60 లక్షల మంది వృద్దులున్నారని వారు ఎంతో నిరాదరణకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2007 వృద్ధుల సంక్షేమ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, వృద్ధులకు ప్రత్యేకించి మంత్రిత్వశాఖ, లేదా కమీషనరేట్ ఏర్పాటు చేయాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పరిధిలో ప్రభుత్వం వృద్దాశ్రమాలను నిర్వహించాలని, వృద్ధులకు ఉచిత వైద్య సదుపాయాలు కల్పించి మందులు ఇవ్వాలని, ఆరోగ్య పరీక్షలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని దీన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. నవంబర్ 8న విజయవాడలో జరిగే సామాజిక సంక్షేమ పింఛనర్ల రాష్ట్ర సదస్సులో పింఛనర్ల డిమాడ్లపై సమరభేరి ప్రకటిస్తామని



సదస్సును జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఇప్పుడిస్తున్న పింఛన్లు ధరల రిత్యా ఎంతమాత్రం సరిపోవని పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. వృద్దులయి పింఛనుదారులు నిరాదారణకు గురవుతున్నారని, వారికి బద్రత, భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వృద్దులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని, వృద్దాశ్రమాలను నెలకొల్పాలని, వైద్యపరంగా ప్రత్యేక సదుపాయాలం కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మోతుకూరి వెంకటరమణ, వృద్దుల సంక్షేమ ట్రిబ్యునల్ కన్వీనర్ మేళం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 2007 వృద్దుల సంక్షేమ చట్టం, 2011లో సవరించిన చట్టం వృద్దులకు ఎంతో మేలుచేసేవిగా ఉన్నాయని వివరించారు. తమ సంతానం నుండి నిరాదారణకు గరవుతున్న వృద్దులు వారి ఆస్థులను రివర్స్ మార్టుగేజ్ కింద పెట్టి లబ్ధిపొందేవిధానాన్ని వివరించారు. ఇప్టా జాతీయ సమితి సభ్యులు గని వృద్దాప్యంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపైనా, తమ సంతానం మూలంగా నిరాదరణకు గురయ్యి పడుతున్న మానసిక వేదనపైనా గీతాలనాలపించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, ఎ.పి.మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి తదితరులు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, బొద్దాని నాగరాజు, కళింగ లక్ష్మణరావు,టి.అప్పలస్వామి, జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు, సనపల శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీపతి,మల్లుల శ్రీనివాస్, యేలేటి విజయానంద్,చంటి రాజు,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు లైన్స్ క్లబ్ మరియు ట్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

### ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 200 జతల యూనిఫామ్ పంపిణీ

చింతలపూడి ప్రభాత వార్త అక్టోబర్ 30:మంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఉచితంగా 200 జతల, యూనిఫామ్ లు ను పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ మరియు ట్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడమైనది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా లైన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ గవర్నర్ కాకరాల వేణుబాబు ట్రేస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మరియు, భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కో కన్వీనర్ డిడ్ల ఆంజిలో లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మార్గాన్ని శ్రీనివాసరావు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ టి అబ్రహం లింకన్ జిల్లా పర్యావరణచైర్పర్సన్ విజి ఎం.వి.ఆర్ కృష్ణ రావు లైన్స్ క్లబ్ వైస్ ఎడిటర్ వి విష్ణుకుమార్ చింతలపూడి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సి రంగి ప్రసాద్ చింతలపూడి మండలం ప్రధానకార్యదర్శి బర్మా శశి లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట




సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తాడే పల్లి స్కైలాబ్ లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వికేయంలో రక్తదాన శిబిరం

చింతలపూడి ప్రభాకర్ అక్టోబర్ 30.. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో చింతలపూడి ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ రోజు అనగా 30.వ తేది నాడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు ప్రజలు ముందుకు వచ్చి వారి యొక్క రక్తదానాన్ని చేసినారు ఈ కార్యక్రమంలో మహబూబ్ పాషా తండ్రి మోహిద్దిన్ 30 సంవత్సరాలు చింతలపూడి అనే అతను ఎప్పటికీ 25 సార్లు తన యొక్క రక్తాన్ని దానం చేసినట్లు అతను 12 సంవత్సరాల నుండి రక్తదానం చేస్తున్న విషయాన్ని తెలియపరిచాడు ఇటువంటి వ్యక్తులు వలన ఆపదలో ఉన్న వ్యక్తులకు ప్రాణదానం జరుగుద్దని ప్రతి ఒక్కరు రక్తదానం చేయటం వలన ఆపదలో ఉన్నటువంటి వారికి రక్తాన్ని ఇవ్వడం వలన పునర్జన్మను ఇచ్చిన వారు



అవుతారని చింతలపూడి ఎస్సై ప్రసాద్ తెలియ చేసారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు గెడ్డమడుగుల విక్రం నాయుడు సీఐ దుర్గా మల్లేశ్వరరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్ పాల్గొన్నారు

## నవభారత్ ఫౌండేషన్ సహాయం మర్చిపోలేనిది డా. సుష్మ

జీలుగుమిల్లి, అక్టోబర్-30, ప్రభాతవార్త: జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏ ఎస్ చౌదరి నవభారత్ ఫౌండేషన్ (జంగారెడ్డిగూడెం) అందించిన సహాయం మర్చిపోలేనిదని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా. సుష్మ అన్నారు. సోమవారం ఆసుపత్రికి జంగారెడ్డిగూడెం ఏ ఎస్ చౌదరి నవభారత్ ఫౌండేషన్ వారు సి ఎస్ ఆర్ నిధుల్లో భాగంగా ప్రజల సౌకర్యార్థం రూ. 4.5 లక్షలు విలువైన వీల్ చైర్, ఆర్ఓ ప్లాంట్, సోఫాలు, డొమెస్టిక్ ఫ్రిడ్జ్ ను అందించినట్లు సుష్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల తరపున సంస్థకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడి రెండవ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష

చింతలపూడి ప్రభాకర్ అక్టోబర్ 30....తలపూడి రెండోవ సచివాలయం పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కమిషనర్ నల్లా రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలోని 613 మందికి కూపన్లు అందజేశామని వారిలో 613 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని నగర కమిషనర్ రాంబాబు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం చంటి, సచివాలయల కన్వీనర్లు గఫూర్, కాంతారావు, ఇమ్మనియులు చింతలపూడి ఎం ఈ ఓ 2 సందిపాము కిరణ్ కుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు గర్భిణులు 10 బాలింతలు 11 మంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 19 మంది పాల్గొన్నారు.



## నవంబర్-05వ తేదీన రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం

పెనుమంట్ర, అక్టోబర్-30, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నవంబర్-05వ తేదీన విజయవాడలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 28వ తేదీన జరుపుకో వలసిన రాష్ట్ర కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం నవంబర్-05వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు విజయవాడలోని గాంధీనగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమైన సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ల రేషియో మరియు వన్ టైం సెటిల్మెంట్ ఫైల్ గురించి, గ్రేడు-2 వీఆర్వోల సమస్యల గురించి మరియు వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో మరియు ఉద్యోగులపై రాజకీయ నాయకుల దౌర్జన్యాలు గురించి చర్చించడం జరుగుతుంది



అని తెలిపారు. రాష్ట్ర కమిటీ సమావేశానికి తప్పనిసరిగా విధిగా రాష్ట్ర కమిటి సభ్యులు,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

## వరకట్నం సమస్య పై ఎక్కువ పిర్యాదులు :పరిష్కారం దిశగా ఎస్ పి రవిప్రకాష్ ఆదేశాలు

భీమవరం అక్టోబర్ 30 ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబడివిజనల్ పోలీసు అధికార కార్యాలయములోసోమవారం రోజు జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ ఐపీఎస్ వారు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఎ వి సుబ్బరాజు ఇరువురు స్పందన కార్యక్రమమును నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 18 ఫిర్యాది దారులు వచ్చి విన్నవించుకున్నారు. ఎక్కవగా వరకట్నం వేదింపులు, సరిహద్దుల విషయములో గొడవలు, సివిల్ వివాదలపై పిర్యాదులు వచ్చాయి. సత్వరమే ఫిర్యాదులన్నిటిపై



చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి జిల్లా ఎస్పీ ఆదేశాలిచ్చారు.

## చంద్రబాబు ద్వారానే భవిష్యత్తు గ్యారెంటీ

పెనుమంట్ర, అక్టోబర్-30, ప్రభాతవార్త: చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా వస్తేనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని నర్సాపురం పార్లమెంట్ దేవాంగ బిసి సాధికారిక సమితి కన్వీనర్ రొ బ్బి భాస్కరరావు అన్నారు. సోమవారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆచంటలో జరుగుతున్న దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కళ్లకు కనబడుతుందని అన్నారు. ఆయన ఏ పని కోసం అయిన నూటికి నూరు శాతం ప్రజల అభివృద్ధి కోసం కష్టపడతారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు హైదరాబాదు నగరం ఎంత అభివృద్ధి



చెందిందో నేటికీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, పేదల బ్రతుకులు మారాలన్న చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు.

## జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో స్పందన



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్‌లోని ప్రజలు స్పందనలో ఇచ్చే ఫిర్యాదులపై, సమస్యలపై, దరఖాస్తులపై సంబంధిత అధికారుల ద్వారా సకాలంలో పరిష్కరించడానికి కృష ఇచేస్తానని ఆర్డీవో కే.అద్దయ్య తెలిపారు. సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందనలో వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కొత్తగా ఆర్డీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించానని, సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానన్నారు.. డివిజన్‌లోని జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కపోలవరం, కొయ్యలగూడెం, ద్వారాకతిరుమల తదితర మండలాల నుంచి 20 మంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో అద్దయ్యకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు అన్ని శాఖల నుంచి అధికారులు పాల్గొనడం విశేషం. వచ్చిన సమస్యల్లో ఇళ్ళస్థలాలు, భూసమస్యలు అధికంగా ఉన్నాయి.

## దోమలు పెరగకుండా చూడాలి

నిడమర్రు, అక్టోబరు 30, ప్రభాతవార్త : దోమల వృద్ధి పెరగకుండా ప్రజలు బాధ్యత వహించాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. సోమవారం మండలంలోని చిన నింద్రకొలను గ్రామంలో వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమలే సమాజానికి ప్రధాన శత్రువులని పేర్కొన్నారు. వీటినియంత్రణకు డ్రైడే ఫ్రైడే



కార్యక్రమం నిర్వహించాలన్నారు. దోమల నియంత్రణ అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. దోమల నివారణ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి డి.కృపావరం, గ్రామ ఆరోగ్య కార్యదర్శులు వీహెచ్.భారతి, ఆశాలు శ్రీజ, లక్ష్మీకుమారి, ఆరోగ్య సహాయకులు సత్యనారాయణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### సమన్వయ కమిటి సమావేశానికి ధర్మరాజు



నిడమర్రు, అక్టోబరు 30, ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన - తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

### నేడు జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ సమావేశం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం సాధారణ సమావేశం ఈ నెల 31న ఉదయం 11.30 గంటలకు కార్యాలయ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 10 అంశాలు ఆమోదం కోసం అజెండాను రూపొందించారు. స్థానిక 20, 29, 2, 24వ వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణానికి, 29వ వార్డులకు మంచినీటి సరఫరా మెటీరియల్ కొనుగోలుకు, 21వ వార్డు పైపు లైన్ నిర్మాణానికిప్రతిపాదనలు ఉంచారు. 9వ వార్డులో ఆర్‌సీసీ కల్వర్టు నిర్మాణానికి తదితర అంశాలపై.

### కార్గో సేవలు వినియోగించుకున్న వారికీ లక్కీ డిప్



అత్తిలి - అక్టోబర్ 30( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తణుకు డిపో లో నూతనంగా ప్రవేశపెట్టిన కార్గో డోర్ డెలివరీ సర్వీస్ ద్వారా 50 కేజీల బరువు వరకు బుకింగ్ చేసిన డోర్ డెలివరీ పార్సిల్ , కొరియర్లను ఇంటి వద్దకు చేర్చే సౌకర్యాన్ని తణుకు పరిసర ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకోవాలని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. ఆర్టీసీ కార్గోలో సరుకు బుక్ చేసుకున్న వారు నిశ్చింతగా ఉండవచ్చని సుశిక్షితులైన సిబ్బంది ఆర్టీసీలో పనిచేస్తున్నారని ఆయన కితాబిచ్చారు . సోమవారం తణుకు బస్ స్టేషన్ ఆవరణ లోని కార్గో కార్యాలయం నందు డోర్ డెలివరీ మాస ఉత్సవాలు సందర్భంగా మొదటి లక్కి డిప్ డ్రా రవీంద్రనాథ్ చేతుల మీదుగా తీశారు. నరేష్ క్లాత్ షోరూం వారు అందించిన బహుమతులను ఈ లక్కీ డిప్ లో గెలుచుకున్న వారికి అందించమని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ఆర్టీసీ సిబ్బంది కి అందచేశారు. తణుకు బస్ డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ తణుకు బస్ డిపోలో ఉన్న డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగించుకున్న వారికి ఐదు వారాలపాటు జరిగే వారోత్సవాలు సందర్భంగా ప్రతి సోమవారం లక్కీ డ్రా తీసి మొదటి మూడు స్థానాలు వచ్చిన వారికి మూడు చీరలు బహుమతులు గా ప్రధానం చేస్తామని తెలిపారు. నవంబర్ 27 న జరిగే బంపర్ డ్రా లో 3 పట్టుచీర లను కూడా పొందవచ్చని వీటిని నరేష్ క్లాత్ షోరూమ్ వారు స్పాన్సర్ చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తణుకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ లాల్, గ్యారేజ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు. మొదటి బహుమతి .కె . వెంకట్, గుమ్మంపాడు, రెండవ బహుమతి ఆల్బమ్స్ నాని , తణుకు. మూడవ బహుమతి ఎమ్ . నాగేశ్వర రావు,అజ్జరం.వీరికి 6 వ తేది న రెండవ డ్రా సందర్భంగా బహుమతులు అందిస్తామని డిపో మేనేజర్ ఎస్ గిరిధర్ కుమార్ తెలియచేసారు.

## యువతకు ఉపయోగపడేలా భగవద్గీత శ్లోకాలు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** భగవద్గీతలో యువతరానికి ఉపయోగపడే 100 ముఖ్యమైన శ్లోకాలతో ప్రత్యేకంగా ఇంగ్లీష్, తెలుగు పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని, విద్యార్థులకు చదువు చాలా ముఖ్యమైందని, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామంజనేయ చౌదరి అన్నారు. తపన ఫౌండేషన్ సహకారంతో హైందవ సంస్థ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామివారి ఆలయం వద్ద సోమవారం 500మంది విద్యార్థులతో సామూహిక గీతాపారాయణ కార్యక్రమం నిర్వహించారు. పెద్దేవం ఆశ్రం మాత శ్రీకృష్ణ నందగిరి విద్యార్థులతో గీతా పారాయణం చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి తపన చౌదరి మాట్లాడుతూ గురువుల గౌరవం, దేవుని పట్ల భక్తిభావం ఉంటే తప్పకుండా జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. తొలుత మద్ది ఆంజనేయస్వామివారిని గారపాటి చౌదరి



దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్), రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ కేఎల్ఎన్.ధనకుమార్, సూరంపూడి సుబ్బరాయ శర్మ, తిప్పాభట్ల రామకృష్ణ, సూరంపూడి నాగమణి, వేమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కేవీబీఆర్ కోరిక నెరవేరింది

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఎట్టకేలకు దివంగత నేత కీసరి విజయభాస్కర్‌రెడ్డి (కేవీబీఆర్) కోరికను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చినందులకు జలపవారిగూడెం గ్రామ ప్రజలు సోమవారం ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల చిరకాల వాంఛ కామవరపుకోట నుంచి జలపవారిగూడెం రోడ్డు 16.8 కిలో మీటర్లు రూ. 7.4 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కృషి చేసిన గ్రామ నాయకురాలు కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డికి, సహకరించిన వైసీపీ ముఖ్య నాయకులు వైవి.సుబ్బారెడ్డి, ఎం.పీ మిథున్‌రెడ్డికి ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆళ్ల నానికి, ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాకు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీనీలాలమ్మ ఆలయం వద్ద అన్నదానం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని పుట్లగట్లగూడెం గ్రామంలోని శ్రీనీలాలమ్మ వారి 12వ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనీలాలమ్మ వారి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధనను గారపాటి చౌదరి ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం రూరల్ బీజేపీ అధ్యక్షుడు పి.సత్యనారాయణ, కే.విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



## సక్రమంగా లేని డ్రెయినేజీ వ్యవస్థతో అనారోగ్యాలు

నిడమర్రు, అక్టోబరు 30, ప్రభాతవార్త : డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం మండలంలోని చానమిల్లి గ్రామంలో రెండవ రోజు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా ధర్మరాజు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి పండించే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే శక్తి ఒక్క పవన్ కళ్యాణ్‌కే సాధ్యమన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు నిమ్మల దొరబాబు, ఉంగుటూరు మండల అధ్యక్షుడు పంది రాంబాబు, ఉంగుటూరు నియోజకవర్గ ఐటీ వింగ్ కోఆర్డినేటర్ అయితం ప్రసాద్, గ్రామ



జనసేన అధ్యక్షుడు గౌతు వెంకన్న, బేతు మురళీ, బుర్ర పవన్, గరికపాటి నాగు, గరికపాటి మణి దీప్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి లో జరిగే తెలుగు మహాసభలకు ప్రవేట్ పాఠశాల అసోసియేషన్ కి ఆహ్వానం



నల్లజర్ల ప్రభాతవార్త : మండలంలోని దూబచర్ల గ్రామంలో రాజమహేంద్రవరంలో జనవరి 5, 6, 7 తారీఖు లలో జరగబోవు ప్రపంచ తెలుగు మహాసభలకు స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ నందు గోపాలపురం జోన్ ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ తో సోమవారం ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ తెలుగు మహాసభల కో- ఆర్డినేటర్ గజల్ శ్రీనివాస్, అన్నయ్య శ్రీరామ, అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా శ్రీరామ్,మాట్లాడుతూ జనవరి 5, 6,7 తారీకులలో జరగబోవు ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రతిస్కూల్ కరస్పాండెంట్, ప్రతిభ గల విద్యార్థులు పాల్గొనాలని ఈ అవకాశాన్ని అందరూ సద్విని పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పెనకటి శివాజీ, గోపాలపురం జోన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, కార్యదర్శి ఆతుకూరి సుధీర్ కుమార్, ట్రెజరర్ జి. ఏడుకొండలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అర్జీ బాధ్యతతో పరిశీలించి పరిష్కరించాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం అక్టోబరు 30 ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని భాధ్యతతో పరిశీలించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికార్లను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ధరఖాస్తులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీ ఓపెన్ అవ్వని విధంగా ఖచ్చితమైన పరిష్కారం చూపాలన్నారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత భాధ్యతతో నిర్వహించినట్లయితే జిల్లా స్పందన కార్యక్రమంకు ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉండదని మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని మన మీద నమ్మకంతో వస్తారని ఒక సారి ఆలోచన చేయాలన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్నేహ పూరిత వాతావరణంలో సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. ఈ రోజు స్పందన ద్వారా 286 అర్జీలు అందాయి. వాటిలో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామ నివాసి అడపా జయరావ్. నా పంటభూమి సర్వే చేసి డాక్యుమెంటు ప్రకారం నాపోలం నాకు చూపించి న్యాయం చెయ్యండి. పెనుగొండ మండలం పెనుగొండ గ్రామ నివాసి దొడ్డిపట్ల వెంకటేశ్వర్లు. ఇండ్ల దగ్గర్లో చికెన్ సెంటరు నడుపు తున్నారు దీనివల్ల చాలా చాలా ఇబ్బందులు పడుచున్నాము. పరిశీలించి పరిష్కారం చూపాలి. అత్తిలి మండలం అత్తిలి గ్రామ నివాసి తేలి రమేష్. మాది నిరుపేద



కుటుంబం మోటారు సైకిలు మెకానిక్ చేసుకుని జీవనం సాగిస్తున్నాను. యస్ సి కార్పొరేషన్ వారి షాపులు ఉన్నాయి, ఒక షాపు నాకు అద్దికి ఇప్పించి జీవనోపాధికి మార్గం చూపించండని కోరారు. ఆచంట మండలం వల్లూరు గ్రామ నివాసి. చిటకన గంగ. భర్త వేధింపులు శరీరక హింసలు పెడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని అమ్మమని ఒత్తిడి చేస్తున్నారు. నాకు రక్షణ కల్పించి న్యాయం చేయవలసిందిగా కోరారు. యలమంచిలి మండలం చించినాడ గ్రామ నివాసి. మల్లుల ప్రవీణ్ మా పొలానికి సంబంధించిన వివరాలను 1బిలో నమోదు చేసి పట్టాదారు పాసు బుక్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డియల్డివో కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, డియస్పి బి. శ్రీనాథ్,వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధులు సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.




## 'జెంటిల్‌మన్-2' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రొడ్యూసర్ కెటి కుంజుమోన్ , జెంటిల్‌మన్ ఫిల్మ్ ఇంటరే ్నషనల బ్యానర్‌పై జెంటిల్‌మన్ 2 చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. చేతన్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎ.గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. నయనతార చక్రవర్తి, ప్రియాలాల్ కథానాయికలు.. చెన్నై పరిసరాల్లో చిత్రీకరించారు. ఈసినిమా మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయిం ది.. 15 రోజులపటు జరిగిన ఈ షెడ్యూ ల్‌లో చేతన్, నయనతార చక్రవర్తి, ప్రియా లాల్, బాడవ గోపి ,సుధారాణి, సితార, శ్రీలత, కన్మణి, లొల్లు సభ స్వామినాధన్, బేబీ పద్మ రాగం, తది తరులు పాల్గొన్నారు. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ మేజర్ హైలెట్‌గా ఉంటాయ న్నారు. తదుపరి షెడ్యూల్ నవంబర్ 3వ వారంలో ప్రారంభమవు తుందని తెలిపారు. చెన్నై, హైదరాబాద్, పాండిచ్చేరిలో గ్రాండ్‌గా షూటింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. మిగతా షెడ్యూల్స్‌ను మలేసియా, దుబాయ్, శ్రీలంకలో జరుపుతామన్నారు.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## కంటెంట్‌ను నమ్మి తీసిన 'పిండం' : హీరో శ్రీరామ్

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుబాటి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఇటీవల మేకర్ పిండం ఫస్టులుక్‌ను విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది.. ఇపుడు టీజర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, దీనికి ముందు నాలుగు సినిమా లు స్టార్ట్‌చేశా మని, అవన్నీ ఇంకా పూర్తికాలేదన్నారు. కానీ రెండు నెలల్లో ఈసినిమా పూర్తయింద న్నారు. కరెక్టర్‌గా మొదలై కరెక్ట్‌గా పూర్తయిందని తెలిపారు. ఇ ంత మంచి నిర్మాతలను నా జీవితంలో చూడలేదన్నారు. మా దర్శకుడు చాలా క్లారిటీ ఉన్న వ్యక్తి అని చెప్పారు. ఈసినిమాలో భాగం కావటం సంతోషం గా ఉందన్నారు. కంటెంట్‌ను నమ్ముకుని చేసిన చిత్రమన్నారు. ప్రముఖ నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ, ఈచిత్రానికి పనిచేసిన ప్రతిభావంతులైనవారు ఇండస్ట్రీలో ఉండాలన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, దర్శకుడు బివిఎస్ రవి, నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి, చిత్ర దర్శకుడు సాయి కిరణ్, ప్రముఖ నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్, హీరోయిన్ ఖుషీ రవి తదితరులు ప్రసంగించారు. ఈచిత్రం హారర్ కథలా ఉంటుందని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని అన్నారు. కథ ఆద్యంతం ప్రస్తుతం, 1990, 1930ల్లో మూడు కాలక్రమాల్లో జరిగేదిగా ఉంటుందని మేకర్స్ తెలిపారు.




## 'హాయ్ నాన్న' ముచ్చట్లు!



నాచురల్‌స్టార్ నాని యూనిక్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మ్యూజికల్ ప్రమోషన్స్ కూడ స్టార్ట్ అయ్యాయి. మొదటి రెండు పాటలు సూపర్‌హిట్లుగా నిలిచాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో సింగిల్‌ను విడుదల చేశారు. ఈపాట నవంబర్ 4న విడుదల కానుంది.. ఈసందర ్భంగా విడుదలచేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. నాని, మృణాల్ ఠాకూర్ లవ్లీ కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.. శౌర్యన్ దర్శకత్వం వహిస్తున్నారు.. బేబి కియారా ఖన్నా నాని కుమార్తెగా కన్పించనుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈఏడాది డిసెంబర్ 7న తెలుగు, తమిల, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది: విజయ్ దేవరకొండ




యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడోచిత్రంగా క్రైమ్, కామెఈ మూవీ కీడాకోలాతో రాబోతున్నారు.. విజి సైన్మా బ్యానర్ పై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు. హీరో రానా దగ్గుబాటి సమర్పిస్తు న్నారు. నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెళ్లిచూపులు చిత్రం ద్వారా నన్ను పరిచయంచేసిన దర్శకుడు తరుణ్‌భాస్కర్ అని అన్నారు. ఈచిత్రంలో మంచి టాలెంటెడ్ యాక్టర్స్ కన్పిస్తున్నారని అన్నారు. తరుణ్‌కు తన కథలపై చాలా నమ్మకం ఉంటుదని తెలిపారు. వందశాతం అందరికీ నచ్చుతుందని తెలిపారు. నవంబర్ 3న అందరూ థియేటర్లలో చూడాలని అన్నారు. బ్రహ్మానందం, తరుణ్ భాస్కర్, రాగ్ మయూర్, చైతన్యరావు , నిర్మాత సాయికృష్ణ, నిర్మాత శ్రీపాద , రాజా గౌతమ్, వివేక్ సాగర్ మాట్లాడారు.



## త్వరలో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్

విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలోరూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సైంధవ్... నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకటేష్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, క్యారెక్టర్ లుక్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా సైంధవ్ విడుదలకు కౌంట్ డౌన్ స్టార్ట్ చేస్తూ మేకర్స్ ఓ బ్రాండ న్యూ పోస్టర్‌ను విడుదలచేశారు. త్వరలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ అద్భుతమైన ఆల్బమ్ రెడీచేశారు.. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో వెంకటేష్ సెలబ్రేషన్స్ మూడ్‌లో ఆనందంగా కన్పించారు.. వచ్చే ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. నవాజుద్దీన్ సిద్ధిఖీ,శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా , బేబీసారా, జయప్రకాష్ వంటి భారీ తారాగణం కన్పించనుంది.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

## నా కల నెరవేరింది: కత్రినా కైఫ్

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదత్యచోప్రా రూపొందిస్తున్న చిత్రం టైగర్3.. స్పైయూనివర్స్‌లో తొలి లేడీ స్పై జోయా . ఈపాత్రలో అందాల ముద్దుగుమ్మ కత్రినా కైఫ్ ఒదిగిపోయారు.. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్‌పాత్రలో నటించారు. ఈభారీ బడ్జెట్ చిత్రంలో జోయా పాత్రలో కత్రినా కన్పిస్తారు.. దీపావళి సందర ్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. మనీష్ శర్మ దర్శకుడు.. టైగర్ ఫ్రాంచైజీ మొదలైనప్పటి నుంచి ఈ పాత్రను మనం చూస్తు న్నాం.. హీరో పాత్రకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చి దిద్దారు.. జోయా విషయానికొస్తే.. శత్రువులను చూస్తే భయపడదు. వారిపై భయంకరంగా ఎదురు దాడి చేస్తుంది.. అంతేకాఉద చాలా తెలివైందని తెలుస్తోంది.. ఈపాత్ర కత్రినా మనసుకి ఎంతో



నచ్చిది.. దీంతో ఆమె ఆ పాత్రలో ఒదిగిపోయింది.. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.. తన దేశాన్ని లేదా కుటుంబాన్ని మానవ తావాదాన్ని కాపాడే సందర్భాల్లో ఓ మహిళ ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడుతుందని టైగర్ 3లో చూపించామని, నా కెరీర్‌లో నేనుచేసిన పాత్రలో జోయా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు.. అమ్మాయిలు లేదా మహిళలు ఈసమాజానికి శక్తివంతమైన రక్షకులుగా వ్యవహరిస్తుంటారని, జోయా పాత్ర ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగుతుందన్నారు.. యుద్ధంచేయాల్సి న సమయంలో ఆమె వెనకడుగు వేయదన్నారు. మగాళ్ల కంటే గొప్పగా ఆమె పోరాటం చేసు ందన్నారు.. నా పాత్రనుచాలా గొప్పగా చూపించారని, ఇలాంటి స్పై చిత్రంలో యాక్షన్‌సీక్వెన్సుల్లో నటించటంతో నా కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.. నూరశాతం న్యాయంచేయటానికి ప్రయత్నించినట్టు ఆమె చెప్పుకొచ్చింది.. జోయా పాత్ర కోసం రెండు నెలలపాటు శిక్షణ తీసుకున్నానని తెలిపారు.. ప్రపంచంలోనే బెస్ట్ యాక్షన్ టీమ్‌తో కలిసి పనిచేసినట్టు తెలిపారు..

## నాగచైతన్య క్లాప్‌తో కొత్త చిత్రం ప్రారంభం

బేబి ఘన విజయంతో బ్లాక్‌బస్టర్ కాంబోగా పేరుతెచ్చుకున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ , దర్శకుడు సాయి రాజేష్.. ఈ కల్ట్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరో కొత్త సినిమాకు శ్రీకారం చుట్టారు. యంగ్ హీరో సంతోష్ శోభన్, సోషల్ మీడియా ఫేమ్ అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈసినిమా సోమవారం స్టార్ హీరో నాగచైతన్య క్లాప్‌తో ప్రారంభమైంది.. దర్శకుడు హరీశ్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ స్క్రిప్టు అందిం చారు. .సుమన్ సాతూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ప్రారంభోత్స వానికి స్టార్ హీరో నాగచైతన్య తోపాటు పలువురు స్టార్ డైరెక్టర్లు హాజరయ్యారు.. దర్శకుడు చందు మొండేటి కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వశిష్ట మల్లిడి దర్శకత్వం వహించారు. హీరో సుశాంత్, దర్శకుడు హను రాఘవపూడి , రాహుల్ సాంకృత్యన్ మూవీ టీంకు విషెస్ తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, బేబి వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే ఆలోచనలో ఉండేవాళ్లమని, బేబి మేకింగ్ టైమ్‌లోనే కొన్ని కథలు అనుకున్నా మని తెలిపారు. అమృత ప్రొడక్షన్స్‌తో కలిసి ఈసినిమా చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు.. నా స్నేహి తుడు సాయి రాజేష్ అద్భుతమైన రైటర్ అని, ఈ కథ విన్నప్పటి నుంచి కోర్ టీమ్ అంతా ఒకేలా హ్యాపీగా ఫీలయ్యామని అన్నారు. చిరకాల మిత్రు డు సుమన్ సాతూరి దర్శకత్వం వహించటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో సంతో ష్ శోభన్, దర్శకుడు సాయి రాజేష్, సుమన్ సాతూరి, హీరోయిన్ అలేఖ్య హారిక, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.



## ఒకేసారి ఐదు సినిమాలు సంచలనం

### 'ఉపేంద్ర గాడి అడ్డా' ప్రీరిలీజ్ వేడుకలో బ్రహ్మానందం

ఒక సినిమా తీయటానికి కింద మీద పడుతునన ఈ రోజుల్లో ఒకేసారి ఐదు సినిమాలు తీస్తుండటం నిజంగా ఓ సంచలనం అని ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం అభివర్ణించారు.. కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్ర గాడి అడ్డా.. ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇదే బ్యానర్‌లో ఇదే హీరోతో తీస్తున్న అయిదు సినిమాల టీజర్లను విడుదలచేశారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, మా అబ్బాయి



కూడా హీరో అనే విషయం తెలిసిందే అన్నారు. ఇలాంటి కొత్త హీరోలను ఆశీర్వదించినపుడు మా అబ్బాయిని కూడా భగవంతుడు ఆశీర్వదిస్తాడనే ఉద్దేశ ్యంతోనే ఈ వేడుకు వచ్చానన్నారు. కుమారుడిని హీరోగా పరిచయం చేయటమే కాదు. ఒకేసారి ఈచిత్ర నిర్మాత అచ్యుతరావు ఒక ఫ్యాక్టరీలాగా ఒకేసారి అయిదు సినిమాలు తీస్తుండటం అభినందనీయం అన్నారు. నిర్మాత అచ్యుతరావు మాట్లాడుతూ, మంచి కథలను ఎంపిక చేసుకుని, టాలెంట్‌ను గుర్తించి మరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాలను తీస్తున్నామని తెలిపారు. నవంబర్ నుంచి ప్రతి నెలా ఒక సినిమాను విడుదల చేస్తామన్నారు.. ఎన్నోఏళ్లుగా విశాఖలో మా ట్రస్టు ద్వారా సంక్షేమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సినిమాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సేవా కార్యక్రమాలకు వెచ్చించదల్చుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె, హీరోయిన్ సావిత్రి కృష్ణ, సహనిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

## 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' నుంచి మరో పాట

సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్ , దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తు న్నారు.. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతోంది.. ఈచిత్రం జనవరిలో విడుదల కానుంది.. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈచిత్రం నుంచి ఫస్టసింగిల్ గుమ్మా. సాంగ్‌ను



విడుదల చేశారు.. నిర్మాత దీపక్ మాట్లాడుతూ, మా బ్యానర్ నుంచి వస్తున్న మరో గుడ్ మూవీ అన్నారు. సినిమా అవుట్ పుట్ బాగా వచ్చిందన్నారు. మూవీని జనవరిలో రిలీజ్ చేయబోతున్నామని తెలి పారు.. అల్లు అరవింద్‌గారు చిత్రాన్నిచూసి అభినందించినట్టు తెలిపారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, మంచి మూవీస్ ఎప్పుడొచ్చినా మనం చూస్తామని, సినిమా లవర్స్ కేవలం పెద్ద సినిమాలే చూడాలని అనుకోరని, వాటితోపాటు మంచి కాన్సెప్ట్ ఉన్న చిన్న సినిమాలను చూస్తార న్నారు. ఈచిత్రంలో మంచి కంటెంట్ ఉందన్నారు. సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర, నటుడు జగదీష్, నటుడు నితిన్, కొరియోగ్రాఫర్ మోయిన్, హీరో సుహాస్, హీరోయిన్ శివాని నాగరం మాట్లాడారు.

**'మా ఊరి పొలిమేర' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్న దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, తాజాగా ఆయన రూపొందించిన చిత్రం మా ఊరి పొలిమేర 2.. పొలిమేర చిత్రానికి ఇది సీక్వెల్. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించారు. గౌరి కృష్ణ నిర్మాత.. నవంబర్ 3న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సోమవారం చిత్ర దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు.**

## అపుడు నాలో మరింత నమ్మకం పెరిగింది

**చిన్న చిత్రానికి సీక్వెల్ చేయటానికి కారణం?**

కథ రాసుకున్నపుడే తప్పనిసరిగా సీక్వెల్ చేద్దామని అనుకున్నాం. కథలో ఉన్న సీరియస్‌నెస్, ఇంకా చెప్పాలనుకున్న కథ మిగిలిపోవటంతో పార్ట్ 2లో చెబుదామని అనుకున్నా.. ఎక్కడైతే పార్ట్1 ముగిసిందో. స్టార్2 అక్కడే మొదలవుతుంది..

**ప్రచార చిత్రాలు చూస్తుంటే కార్తికేయ చిత్రానికి పొలిమేరకు పోలిక ఉన్నట్టు అన్పిస్తుంది?**

సినిమా విడుదల తర్వాత కార్తికేయకు మా కథకు ఎటువంటి సంబంధం లేదని తెలుస్తుంది. గుడి అనే కామన్ పాయింట్ తప్ప కార్తికేయ చిత్రానికి మా చిత్రానికి ఎటువంటి సంబంధం లేదు.



**మొదటి పార్ట్‌లో ఊహించని ట్విస్టులు ఉంటాయి.. పతాక సన్నివేశాలు కూడ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. పార్ట్2లో ఎటువంటి ట్విస్టులు ఉంటాయి?**

మొదటి పార్ట్ చూసిన వాళ్లు అందులోని ట్విస్టులను బాగా ఎంజాయ్ చేశారు.. పార్ట్2పై వాళ్లలో అంచనాలు పెరిగా యి.. అందుకే పార్ట్ 2 స్క్రీన్‌ప్లేను మరింత బలంగా తయారు చేసుకున్నాను.. ఈచిత్రంలో ప్రేక్షకులు, ఊహించని ఎనిమిది ట్విస్టులు ఉంటాయి.. తప్పకుండా పార్ట్1కు మించే విధంగా దాంతో పోల్చితే దాదాపు పది రెట్ల థ్రిల్‌ను ఫీలవుతారు. పతాక సన్నివేశాలుషాకింగ్‌గా ఉంటాయి.. పొలిమే 3 కూడ ఉంటుందని ప్రకటించాను.. దీనికి సంబంధించిన కథ కూడ రెడీగా ఉంది.

**మా ఊరి పొలిమే పార్ట్1కు మీకు లభించిన కాంప్లిమెంట్స్?**

వాస్తవంగా పార్ట్1 ఒటిటిలో విడుదల కావటంతో నాకు పెద్దగా స్పందన తెలియలేదు.. మేం ఎటువంటి ప్రచారం లేకుండానే చిత్రాన్ని ఒటిటిలో విడుదలచేశాం... సినిమా చూసిన తర్వాత చాలా మంది బాగుందని సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు.. సీనియర్ నటుడు శుభలేఖ సుధాకర్ ఫోన్ చేసి అభినందించారు. ఆయన దర్శకుడిగా నీకు మంచి భవిష్యత్ ఉంది అని చెప్పటంతో నాలో నాపై మరింత నమ్మకం పెరిగింది.

**సత్యం రాజేష్ ఈచిత్రాన్ని ఓన్ చేసుకుని చేశాడని అన్పిస్తుంది?**

సత్యం రాజేష్ ఎంతో తపన పడే వ్యక్తి. నటుడిగా ఎటువంటి పాత్రను ఇచ్చిన చేయగలడు.. సత్యం రాజేష్ దర్శక, నిర్మాతల పట్ల ఎంతో గౌరవం ఉన్న వ్యక్తి.

**మా ఊరి పొలిమేర 2 థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నారా?**

ఈసినిమాను థియేటర్‌లోనే విడుదల చేద్దామని అనుకున్నాం అన్నకున్నట్టుగానే సినిమాను చేశాను.. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఖర్చుపెట్టాడు. ఇపుడు వంశీ నందిపాటిగారి సహకారంతో చాలా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం.. బన్నీవాస్ గారు చూడటం ఆయనకు నచ్చటంతో మా సినిమా పెద్ద రేంజ్‌కు వెళ్లింది.. ఈసినిమాకు వీరి వాళ్లే మంచి బజ్ ఏర్పడింది.

**ఈచిత్ర కథానాయిక కామాక్షి మీ దర్శకత్వ శాఖలో భాగం చేసుకోవటానికి కారణం?**

ఆమెకు దర్శకత్వం మీద ఆసక్తి ఉండటంతో నేనుకూడ ఓకే అన్నారు.. మొదట్లో పెద్దగా నమ్మలేదు.. తర్వాత ఆమె ప్రతిభ చూసి నాకు నమ్మకం పెరిగింది. తెలుగులో ఫీమేల్ డైరెక్టర్స్ కూడ తక్కువే..ఆమె తప్పకుండా తెలుగులో మంచి దర్శకురాలు అన్పించుకుంటుందనే నమ ్మకం ఉంది..

**మీ తదుపరి చిత్రం?**

పొలిమేర 3 కంటే ముందు మరో సినిమా చేయాలనుకుంటున్నాను.. ఎందుకంటే వెంటనే పొలిమేర 3 చేస్తే నన్ను అందరూ చేతబడుల దర్శకుడు అంటారేమో (నవ్వుతూ)

# శరీరం పరిమళభరితంగా ఇలా..



చక్కని స్ప్రే లేదా పెర్‌ఫ్యూమ్ ఉపయోగిస్తే దాని ప్రభావంతో శరీరం పరిమళాలు వెదజల్లడమే కాదు.. మనసు కూడా కాస్త ఉత్సాహంగా మారుతుంది. అయితే ఇలా చేయడం వల్ల వచ్చే పరిమళం కొద్ది సమయం మాత్రమే ఉంటుంది. మరి, రోజంతా పరి మళభరితంగా ఉండాలంటే మనం ఉపయోగించే బ్యూటీ ఉత్పత్తులు, వేసుకునే దుస్తులు.. తదితర విషయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...

ఉదయం స్నానం చేసిన తర్వాత సాయంత్రం వరకు రకరకాల పనులు మీద బయటకి వెళ్లి వస్తుంటాం. అటువంటప్పుడు ముఖం జిడ్డుగా అనిపిస్తే సబ్బు, ఫేస్‌వాష్ చేసుకోవడం కంటే బేబీ వైప్స్‌తో తుడుచుకోవడం మేలు. ఫలితంగా మురికి తొలగిపోయి ముఖం తాజాగా కనిపించడమే కాదు. పరిమళభరితంగా కూడా ఉంటుంది.

❖. రోజంతా పరిమళభరితంగా ఉండాలనుకున్నప్పుడు అలంకరణలో భాగంగా ఉపయోగించే నెయిల్ పాలిష్ వంటివి కూడా సెంటెడ్ ఉత్పత్తులని ఎంపిక చేసుకోవడం మంచిది. అలాగే హెయిర్‌స్ప్రే, బాడీ స్ప్రే.. వంటివన్నీ ఉపయోగించి చెమట వాసన రాకుండా జాగ్రత్తపడాలి.

❖ చాలామందిలో పాదాలకు చెమట పట్టి వాసన వస్తుంటుంది. మీరూ ఇదే సమస్యతో సతమతమవుతున్నారా? అయితే స్నానం చేసిన తర్వాత కాళ్లను బాగా ఆరనిచ్చి సెంటెడ్ మాయిశ్చరైజర్ అప్లైచేయండి. అలాగే సాక్సులు ధరించేవారు వాటిలో పరిమళాలు వెదజల్లే పౌడర్ వేసినట్లయితే పాదాల నుంచి చెమట వాసన రాకుండా చెక్ పెట్టవచ్చు.



❖ శరీరం పరిమళభరితంగా ఉండాలంటే వేసుకునే దుస్తులు కూడా సువాసనలు వెదజల్లడం చాలా ముఖ్యం. అందుకే దుస్తులు ఉతికేటప్పుడు ఫ్యాబ్రిక్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల్ని వాడుతూనే వార్డ్‌రోబ్‌లో భద్రపరిచేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

❖ చేతులు, మణికట్టు, మెడ భాగాల్లో తప్పకుండా పెర్‌ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి. అలాగే స్ప్రే చేసుకున్న వెంటనే దాన్ని చేత్తో తాకకూడదు. అప్పుడే ఆ పరిమళం ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ❑



## చెలి చిట్కా

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# మా దారులు వేరైనా.. లక్ష్యం ఒకటే




వారిద్దరూ అక్క చెల్లెళ్లు... ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివారు. మంచి ఉద్యోగాలూ అందుకున్నారు. అంతటితో సంతృప్తి పడిపోలేదు. తాము చేసేది అందరికీ ఉపయోగపడాలనుకున్నారు. అందుకే, ఒకరు కృత్రిమ మేధతో గుండెపోటుని నివారించే మార్గాలపై పరిశోధన చేస్తుంటే, అమరొకరు ఫుడ్‌టెక్నాలజీతో పోషకాహార లోపాన్ని అధిగమించే అవకాశాల్ని వెతుకుతున్నారు. వారే ఆకాశ కుముదిని, హేమంతిక. తాజాగా ప్రధానమంత్రి రిసెర్చ్ ఫెలోషిప్ (పిఎమ్మార్‌ఎఫ్)నీ అందుకున్న హేమంతిక వీరి గూర్చి తెలుసుకుందాం..

'చేసే పని పదిమందికీ ఉపయోగపడితేనే.. సార్థకత ఉంటుందని' తరచూ చెబుతారు అమ్మానాన్న. ఆ మాటలే స్ఫూర్తిగా నేనూ, అక్క మా కెరియర్‌ని నిర్మించుకోవాలనుకున్నాం. మాది వరంగల్, నాన్న నీలకంఠేశ్వరరావు ఎన్ఐటిలో ప్రొఫెసర్‌గా పనిచేసి స్వచ్ఛంద విరమణ తీసుకున్నారు. అమ్మ పద్మావతి గృహిణి. అక్క కుముదినీ నేనూ చిన్నప్పటి నుంచీ చదువుల్లో చురుగ్గా ఉండేవాళ్లం. ఇంటర్మీడియట్ వరకూ వరంగల్, గుంటూరుల్లో నా చదువు సాగింది. తర్వాత ఎన్ఐటి రవుర్కేలాలో సీటు సంపాదించుకున్నా. బిటెక్ చివరి ఏడాదిలో ఉన్నప్పుడు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. అందులో బెంగళూరు స్టార్టప్ 'ఎఫైన్ ఎనలిటికల్స్'లో డేటాసైంటిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. ఇక్కడ రెండేళ్లు పనిచేసినా.. ఏదో అసంతృప్తి. ఆ సమయంలోనే మనదేశంలో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయన్న వార్తలు నాలో ఆలోచన రేకెత్తించాయి. మరో పక్క కృత్రిమ మేధను సామాజిక ప్రయోజనాలకోసం ఎలా వినియోగించుకోవచ్చో తెలుసుకోవాలన్న ఉత్సాహం నన్ను పరిశోధనా రంగంవైపు నడిపించాయి. అలా పరిశోధిస్తున్న.. నేను గేట్ రాయలేదు. కానీ, ఎన్ఐటి, ఐఐటిల్లో చదివే విద్యార్థులు తమ సిజిపిఎ 80 శాతం కంటే ఎక్కువ ఉన్నప్పుడు నేరుగా రిసెర్చ్ రంగంలోకి అడుగుపెట్టే అవకాశం ఉండటంతో దాన్ని వినియోగించుకుని ఐఐటి ఢిల్లీలో చేరా. నేను కోకుకున్నట్లే కృత్రిమ మేధను ఎంచుకుని అధ్యయనం చేస్తున్నా. ఇందులో భాగంగా స్మార్ట్‌వాచ్ వినియోగదారుల డేటాను సేకరించి.. గుండెపోటు కారణాలను విశ్లేషించడం, ఆ ముప్పుని తగ్గించే అంశాలను గుర్తించడం వంటి అంశాలపై నా రిసెర్చ్ సాగుతోంది. దీనిపనే ఉపకార వేతనం కోసం పిఎంఆర్‌ఎఫ్‌కి సంక్షిప్తంగా వివరాలు రాసి పంపించా. రెండు రోజుల క్రితమే ఈ ఫెలోషిప్‌కి ఎంపికయ్యానని మెయిల్ వచ్చింది. ఈ పథకంలో భాగంగాఒక్కో విద్యార్థికి మొదటి రెండేళ్లలో నెలకు రూ.70 వేలు, మూడో ఏడాదిలో నెలకు రూ.75 వేలు, చివరి రెండు సంవత్సరాల్లో నెలకు రూ.80 వేలు చొప్పున భృతి అందజేస్తారు. దీనికి అదనంగా ఏడాదికి రూ. 2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.10 లక్షల గ్రాంటు పొందే అర్హత లభిస్తుంది. మూడేళ్ల క్రితం ఐఐటి గువాహటీలో పిహెచ్‌డి చేస్తోన్న మా అక్క కుముదిని కూడా ఈ ఉపకార వేతనాన్ని అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల్లో అరుదుగా, సహజంగా దొరకే కూరగాయల నుంచి సూప్ మిక్సర్ తయారీపై ఫుడ్ టెక్నాలజీ విభాగంలో తను పరిశోధన చేస్తోంది. ప్రస్తుతం ఆ సంస్థ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జపాన్‌లో ఉంది ।మా దారులు వేరైనా.. లక్ష్యం మాత్రం ఒకటే అందుకోసంఎంతైనా శ్రమించగలం. ❑

# ఇంక్ మరకలు వదిలేలా..



పిల్లల యూనిఫాంపై ఇంకు మరకలు కనబడితే ప్రాణం పోయినంత పని అవుతుంది. వాటిని ఎలా వదిలించాలో తెలియక సతమతమవుతాం. కానీ ఇంటి చిట్కాలతోనే సిరా మరకలను మాయం చేయొచ్చు.

- బేకింగ్ సోడాతో ఏ రకమైన మరకలైనా వదిలించవచ్చు. రెండు స్పూన్ల బేకింగ్ సోడా తీసుకొని కాస్త నీళ్లు కలిపి పేస్ట్‌లా చేసుకోవలి. దూది ఉండను ఈ మిశ్రమంలో కొంతసేపు నానబెట్టి, మరకలపై దాంతో రుద్దాలి. తర్వాత మామూలు డిటర్జెంట్‌తో దుస్తులను ఉతకాలి.
- పావుకప్పు వైట్ వెనిగర్‌కు కొన్ని నీళ్లని కలిపి ఇంక్ పడిన వస్త్రంపై వేసి అరగంట పాటు నాననివ్వాలి. మధ్య మధ్యలో ఆ మిశ్రమంతో తడుపుతూ ఉండాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేయాలి. ఇంక్ మరకలను వదిలించడంలో వైట్ వెనిగర్ సమర్థవంంగా పనిచేస్తుంది.
- ఉప్పు కూడా సిరా మరకలను తొలగించగలదు. మరకపై కొంచెం ఉప్పు వేసి దానిపై తడి వస్త్రాన్ని 20 నిమిషాలు ఉంచి ఆపై ఉతకాలి. మొదటి ప్రయత్నంలో మరక వదలకపోతే మరోసారి ప్రయత్నించొచ్చు.
- . జీన్స్‌పై సిరా మరకలను తొలగించడానికి నెయిల్ పాలిష్ రిమూవర్‌ని ఉపయోగించొచ్చు. ఇందులోని ఆల్కహాల్ ఇంక్ మరకలను వదిలిస్తుంది. చివర్లో సబ్బుతో ఉతికితే చాలు. ❑

# స్వీట్ కార్న్ కేక్



**కావల్సినవి :** స్వీట్‌కార్న్ గింజలు– రెండున్నర కప్పులు, చిక్కటిపాలు– కప్పు కొబ్బరిపాలు–కప్పు, మొక్కజొన్న రవ్వ– రెండు కప్పులు, పంచదార–కప్పున్నర, నూనె–ముప్పావుకప్పు, గుడ్లు–నాలుగు, కొబ్బరికోరు– కప్పు, ఉప్పు– తగినంత, బేకింగ్‌సోడా– అరచెంచా

**తయారీ :** ముందుగా అవెన్‌ని 350 డిగ్రీల ఫారిన్‌హీట్ దగ్గరవేడిచేసి ఉంచుకోవాలి. బేక్ చేయాల నుకుంటున్న పాన్‌కి బటర్ రాసి సిద్ధం చేసి పెట్టు కోవాలి. మిక్సీ జార్‌లో మొక్క జొన్న గింజలు, పాలు వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఇందులోనే కొబ్బరిపాలు, మొక్కజొన్న రవ్వ, పంచదార, నూనె, గుడ్లు, ఉప్పు వేసి అన్నీ దానితో ఒకటి కలిసేటట్టుగా బాగా కలుపుకోవాలి. చివరిగా బేకింగ్ సోడా వేసి కలిపి ఈ మిశ్ర మాన్ని బేకింగ్‌పాన్‌లో వేసి 50 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి. చివరిగా టూత్‌పిక్‌ఓ గుచ్చి చూస్తే పిండి టూత్‌పిక్‌కి అంటుకోకుండా ఉండాలి. అవెన్ నుంచి తీసి.. అంచుల నుంచి కేక్‌ని తవేరుచేసి చల్లార్చుకోవాలి. ❑

# వీటికి వీడ్కోలు పలకండి !



రోగనిరోధక శక్తి పెంచే ప్రయత్నాల్లో ఉంటే వాటితోపాటు వేటిని దూరంగా ఉంచాలో కూడా తెలుసుకోండి మరి!

- చక్కెర.. ఎక్కువగా ఉండే బేకరీ పదార్థాలు, మిఠాయిలు, డ్రింక్‌లకు దూరంగా ఉండాలి.
- వీటితో కొవ్వు పెరగడమే కాదు.. గుండె జబ్బులకీ దారి తీస్తాయి.
- మైదా, దాంతో చేసిన బ్రెడ్, బాగా పాలిష్ చేసిన బియ్యం. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తాయి. ఆ ప్రభావం రోగనిరోధక శక్తిపై పడుతుంది. బదులుగా పీచు, పిండి పదార్థాలను అందించే ఆహారంపై ఎక్కువ దృష్టి పెట్టాలి.
- ఎక్కువ శుద్ధి చేసిన నూనెలూ ఇన్‌ఫ్లమేషన్‌ను కలిగిస్తాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియాపైనా ప్రభావం చూపుతాయి. గానుగ నూనెలను వాడితే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తపోటునూ నియంత్రణలో ఉంచుతాయి.
- కాఫీలో యాంటీ ఆక్సిం డెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధిక మోతాదులో ఉంటాయి. పరిమితంగా తీసుకుంటే మంచిదే. అతిగా మారితే అజీర్తి, కడుపు ఉబ్బరంతోపాటు రోగనిరోధక శక్తి పైనా ప్రభావం చూపుతుంది. తక్కువ కెఫెన్ ఉన్నవాటిని ఎంచుకుంటే మేలు.
- ప్రాసెస్ట్ మాంసమూ గుండెజబ్బు, రక్తపోటుతోపాటు కొన్ని సార్లు క్యాన్సర్‌కీ కారణ మవుతుంది. అందువల్ల తాజాదానికే ప్రాధాన్య మివ్వండి. ❑

## ఆధ్యాత్మికం

# అది అష్టమ అవతారం..



దశావతారాల్లో బలరామ అవతారం కృష్ణావతారానికి బదులుగా, అష్టమ అవతారంగా జగత్ ప్రసిద్ధం. జయదేవుడు 'జయజగదీశ హారే' అంటూ గానం చేసింది దీని గురించే. కృష్ణపరమాత్ముడు చెరసాలలో దేవకీ గర్భంలో ప్రవేశించడం ఒక విచిత్రం. బలరాముడి జన్మ వృత్తాంతం ఇంకో అద్భుతం మధురానగరం యాదవరాజులకు ముఖ్యపట్టణం. కంసుడు తన ముద్దుల చెల్లెలు దేవకికి వసుదేవుడితో వివాహం చేశాడు. కొత్త దంపతులను రథంలో తీసుకు వెళ్తుండగా దేవకి అష్టమ గర్భం నీ పాలిట మృత్యువని వెల్లడించింది. ఆకాశవాణి. అది విన్న కంసుడు దేవకిని చంపబోతే ఆ శివును నీకే అప్పజెప్తా నని వసుదేవుడు మాటి చ్చాడు. గండం గడిచినా, కారాగారం తప్పలేదు. హరి అనుగ్రహంతో వారికి బలరామ, కృష్ణులు జన్మించారు.న అన్నదమ్ములు ధరానికి వెన్నుదన్నుగా నిలిచారు. చెరసాలలో దేవకికి పుట్టిన ఆరుగురు శిశువులను కంసుడు వధించాడు. ఆదిశేషుడు ఏడో శిశువుగా దేవకి గర్భంలో ప్రవేశించగా, యోగమాయ ఆ గర్భాన్ని రోహితణిలో ప్రవేశపెట్టింది. ఆ తేజం బలరాముడిగా అవతరాంచాడు. ఆ తర్వాత దేవకి గర్భంలో విష్ణుమూర్తి, యశోద గర్భంలో ఆదిపరాశక్తి ప్రవేశించారు. కృష్ణుడు పుట్టగానే వసువేవుడు యశోదకు అప్పగించి, ఆదిశక్తిని దేవకికి ఇచ్చాడు. శిశువు గురించి విన్న కంసుడు, ఆడపిల్లనే కనికరం లేకుండా ఛేదించబోయాడు. మృత్యువు నీ కోసం గోకులంలో ఎదురుచూస్తోంది అంటూ హెచ్చరించింది ఆదిశక్తి. బలరామ కృష్ణులు ఒకేచోట పెరిగి పెద్దవారయ్యారు. ఆదిశక్తి చేసిన మహోపకారానికి, భక్తిపూర్వకంగా వసుదేవుడు భద్రదకాళి, విజయదుర ఝఘ, వైష్ణవి, కుముంద, చండీక, కృష్ణ, మాధవి, కన్యక, మాయ, నారాయణి, ఈశాన శారద, అంబిక, ఇళ–ఇలా పద్నాలు విధాల సత్కరించాడు. అన్నీ అమ్మవారి కళారూపాలే. అలా జగన్మాత అప్పుడు, ఇప్పుడు కూడా నిత్యపూజలు అందుకుంటోంది.



# పిల్లలు సరదాగా సాధించేయనివ్వండి ..



ఆహార పుటల వాట్లు, చదవుల ఒత్తిళ్లు, ఆటలాడే సమయం లేకపోవడం వంటి కారణాలతో చిన్నారుల్లో ఊబకాయం పెరుగుతోంది. అలాగని పెద్దలు వారితో పరుగు పెట్టిద్దామనో, కసరత్తులు చేయిద్దామనో ప్రయత్నిస్తే మాత్రం ససేమిరా అంటారు. అలాగని వదిలేస్తే అనేక అనారోగ్యాలు వాళ్లను చుట్టుముట్టే ప్రమాదం అంటున్నాయి అధ్యయనాలు. మరి వారిలో శారీరక శ్రమ ఎలా చేయించాలి అంటారా?

**ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..** అధిక బరువు ఉన్నామని బాధపడే చిన్నారులను వెక్కిరించడం, తక్కువ చేసి మాట్లాడటం, ఇతర చిన్నారులతో పోల్చి చూపడం వంటివి వారిలో ఆత్మన్యూనతకు కారణమవుతాయి. బరువు తగ్గడం అందం కోసమో, ఇతరుల మెప్పుకోసమో కాదు. ఆరోగ్యంగా ఉండటానికి తప్పనిసరి అనే విషయం వారికి అర్థమయ్యేలా చెప్పండి అప్పుడు అర్థం చేసుకుంటారు.

**బరువులే ఎత్తాలనుకోవద్దు ..** శారీరక వ్యాయామం చేయడమంటే పెద్ద పెద్ద బరువులు మోయడం, ట్రెడ్ మిల్స్ మీద నడవడం వంటివే అవసరం లేదు. వారు మెచ్చే ఆటలో, నృత్యమో మరొకటో ఎంచుకోవచ్చు. రోజూ స్కూలు నుంచి వచ్చాక అరగంట పాటు సైకిల్ తొక్కమనండి. నీళ్లు చిన్నారులకు తరగని ఉత్సాహన్నిస్తాయి. ఉదయమో సాయంత్రమో ఓ గంట ఈత, తాడాట, వాలీబాల్, బాస్కెట్‌బాల్, దాగుడు మూతలు ఒకటేమిటి ఒళ్లు అలసేలా ఏది ఎంచుకున్నా సరే!

**పిల్లల దినచర్య పక్కాగా ఉండాలి.** దేనికదే ప్రణాళికాబద్ధంగా సాగిపోవాలి. లావెక్కిపోతున్నారంటూ కడుపు మాడ్చే ప్రయత్నం అసలే వద్దు. పోషకాలన్నీ అందేలా తప్పక చూసుకోండి. ఒత్తిడి కూడా ఊబకాయానికి కారణం అవుతుంది. దాని గురించీ తెలుసుకొని దాన్ని తగ్గించే మార్గాలను వెతికితే సరి. ❑

# ఫ్రెండ్‌తో బ్రేకప్ అయిందా ?

'స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం.. అన్నాడో సినీ కవి. శాశ్వతమనుకున్న స్నేహబంధం కూడా అప్పుడప్పుడూ చిక్కుల్లో పడచ్చు. చినికి చినికి గాలి వానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా రావచ్చు. మరి, అప్పటిదాకా మన అనుకున్న వాళ్లే మన నుంచి దూరమైతే ఆ బాధను తట్టుకోగలమా? వాళ్ల జ్ఞాపకాల నుంచి బయటపడగలమా? అంటే అది మా వల్ల కాదనే సమాధానమే వస్తుంది చాలామంది దగ్గర్నుంచి! అలాగని దాన్నే తలచుకుంటూ ఎన్నాళ్లని అక్కడే ఆగిపోతాం.. అందుకే ఆ ఆలోనల్లోంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి కొత్త జీవితాన్ని ప్రారంభించమంటున్నారు నిపుణులు మనల్ని కాదని వెళ్లిపోయిన వారి కోసం బాధపడాల్సిన అవసరం లేదంటున్నారు. అసలు ఇంతకీ స్నేహబంధం విడిపోవడానికి కారణాలేంటి? ఆ పరిస్థితుల నుంచి బయటపడాలంటే ఏం చేయాలి?

- . కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అనుబంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు నిపుణులు.
- అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైం దంటే. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టకుడదు.
- . ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటినే పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుంపట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.
- . స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయేవారూ లేకపోలేదు.
- స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకుముందు లాగా గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.
- . చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి, వారి గురించి మీకు చెడుగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు.
- నమ్మకం లేని చోట ప్రేమకాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచే ఇద్దరి మధ్య దూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు.



**మనసు మార్చుకోండి !**

ఇలా స్నేహబంధం వీగిపోవడానికి కారణాలు ఎన్ని ఉన్నా.. ఆ బాధ నుంచి బయటపడడం అంత సులభం కాదని చెబుతున్నారు మానసిక నిపుణులు వాళ్ల గురించే ఆలోచిస్తూ కూర్చుంటే జీవితంలో ముందుకెళ్లలేం..కాబట్టి వీలైనంత త్వరగా ఈ నెగెటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టి మనసును మీకు నచ్చిన అంశాలపైకి మళ్లిస్తే.. మిమ్మల్ని కాదని వెళ్లిపోయిన వారిని త్వరగా మర్చిపోగలుగుతారు. తద్వారా మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతారు. ఒకవేళ ఎన్ని చేసినా వాళ్లను మర్చిపోలేక మానసికంగా కుంగిపోతున్నట్లయితే మాత్రం నిపుణుల్ని సంప్రదించి, కౌన్సెలింగ్ తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది. ❑

# బుమ్రా నాకంటే మంచి బౌలర్

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో టీమిండియా పేస్‌బౌలర్ జస్ప్రీత్‌బుమ్రా అదరగొడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా నిప్పులు చెరిగాడు. ఈమ్యాచ్‌లో 6.5ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా ..32పరుగులు ఇచ్చి 3వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు ఈటోర్నీలో ఆడిన ఆరుమ్యాచ్‌లలో 14వికెట్లు పడగొట్టిన బుమ్రా ..అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ఈనేపథ్యంలో బుమ్రాపై పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. కొత్తబంతితో బుమ్రా అద్భుతాలు సృష్టిస్తున్నాడని బుమ్రాను కొనియాడారు. బుమ్రా పవర్ ప్లేలో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బంతిని రెండువైపులా స్వింగ్ చేయగల సత్తా అతనికి ఉంది. బ్యాటర్ మూమెంట్స్‌కు తగ్గట్లుగా బౌలింగ్ చేస్తున్నాడు. కొత్తబంతితో నాకంటే బాగా బౌలింగ్ చేస్తున్నాడనటంలో ఎలాంటి సందేహం లేదు. వరల్డ్ క్రికెట్‌లో నావరకు అయితే బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని ఓటివి ఛానెల్‌తో మాట్లాడుతూ అక్రమ్ పేర్కొన్నాడు.




## శ్రీలంక జట్టు వీరాభిమాని అబేశేఖర కన్నుమూత

### సంతాపం తెలిపిన దిగ్గజ క్రికెటర్లు



**కొలంబో:** శ్రీలంక క్రికెట్ జట్టు వీరాభిమాని పెర్సీ అబేశేఖర (87) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తనస్వగృహంలో తుదిశ్వాస విడిచారు. అందరూ అబేశేఖరను ముద్దుగా "అంకుల్ పెర్సీ" అని పిలుచుకునేవారు. శ్రీలంక జట్టు ఎక్కడ ఆడిన ఆయన స్టేడియంకు వచ్చి సపోర్టు చేసేవాడు. 1979ప్రపంచకప్ నుంచి తనజట్టును ఉత్సాహపరుస్తూ వచ్చాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత స్టేడియాల్లో అంకుల్ పెర్సీ శ్రీలంక జాతీయ జెండాను రెపరెపలాడించేవారు. గతేడాది వరకు జట్టుతోనే కలిసి ప్రయాణం చేసిన అంకుల్ పెర్సీ ..అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యారు. ఈక్రమంలోనే ఈఏడాది సెప్టెంబర్‌లో వైద్యఖర్చుల కోసం రూ.50లక్షల చెక్‌ను శ్రీలంక క్రికెట్‌బోర్డు అబేశేఖరకు అందించింది. అదేవిధంగా ఈఏడాది ఆసియాకప్ సందర్భంగా టీంఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా అభేశేఖరను తన నివాసంలో కలిశాడు. కాగా ఆయన మృతిపట్ల శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య, రస్సెల్ అర్నాల్డ్, సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.

## ఆటగాళ్ల ఎంపికపై అవినీతి ఆరోపణలు

### పాకిస్థాన్‌జట్టు చీఫ్ సెలక్టర్ పదవికి ఇంజమామ్ ఉల్‌హక్ రాజీనామా

**ఇస్లామాబాద్:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన చేస్తుంది. దీంతో ఈటోర్నీ ముగిసిన తర్వాత జట్టుతోపాటు సెలక్షన్ కమిటీలో మార్పులు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు (పిసిబి) ఇటీవల హింట్ ఇచ్చింది. కెప్టెన్‌గా బాబర్ అజామ్‌ను తొలగిస్తారని వార్తలొస్తున్నాయి. ఈక్రమంలోనే పిసిబిలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛీఫ్‌సెలక్టర్‌గా ఉన్న ఇంజమామ్ ఉల్ హక్ తనపదవికి రాజీనామా చేశాడు. తన రాజీనామా లేఖను పిసిబి ఛీఫ్ జకా అష్రఫ్‌కు పంపించాడు. అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడానికి పిసిబి ఐదుగురు సభ్యులతో నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. 'కొం తమంది వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. ఆ ఆరోపణలపై నిజనిజాలు తెలుసుకోవాలి. ఈఅంశంపై పిసిబి విచారణ చేయాలి. నాకు ప్లేయర్ ఏజెంట్ కంపెనీతో ఏ సంబంధమూ లేదు "అని ఇంజమామ్ ఉల్ హక్ పేర్కొన్నాడు. కాగా యజో ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్లేయర్స్ ఏజెన్సీలో ఇంజమామ్ వాటాదారుగా ఉన్నట్లు తెలుస్తుంది. పాక్‌జట్టులోని ప్రధాన ఆటగాళ్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ , షాహీన్ అఫ్రీది మరికొంతమంది ప్లేయర్లకు ఈసంస్థతో అనుబంధం ఉంది. ఇంజమామ్ ఉల్‌హక్‌కు అనుకూలంగా ఉండే ఆటగాళ్లనే ప్రపంచకప్‌కు ఎంపిక చేశారని ఆరోపణలు ఉన్నాయి.



# సెమీస్‌రేసులో అఫ్ఘానిస్థాన్

## శ్రీలంకపై 7వికెట్లతేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో 5వ స్థానం

**లక్నో:** వన్డేప్రపంచకప్‌లో అగ్రశ్రేణి జట్లను సైతం సవాల్ చేస్తున్న అఫ్గానిస్తాన్ మరోసారి అదరగొట్టింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో అదరగొట్టి వరల్డ్‌కప్‌లో మూడో విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లాండ్ ,పాకిస్తాన్‌లకు షాకిచ్చిన అఫ్గానిస్థాన్ ..సోమవారం పూణేవేదికగా జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను ఓడించి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బౌలింగ్ చేసి శ్రీలంకను 241 పరుగులకే కట్టడి చేసిన ఆఫ్ఘాన్ ..ఛేదనలో 45.2ఓవర్లలో 3వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. దీంతో శ్రీలంకపై 7వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈమ్యాచ్‌లో ఆఫ్ఘాన్ ఆటగాళ్లు రహ్మత్ షా (73బంతుల్లో 62, 7ఫోర్లు )రాణించగా ..కెప్టెన్ హస్మతుల్లా షాహిది (74బంతుల్లో 58 నాటౌట్, 2ఫోర్లు 1సిక్స్), అజ్మతుల్లా ఓమర్‌జయ్ (62 బంతుల్లో 72 నాటౌట్ , 6ఫోర్లు 3సిక్సర్లు )అజేయంగా నిలిచి ఆజట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. ఈమ్యాచ్‌లో గెలుపుతో పాయింట్ల పట్టికలో లంక, పాకిస్థాన్‌లను వెనక్కి నెట్టిన అఫ్గాన్‌జట్టు ఐదోస్థానానికి దూసుకెళ్ళింది.

**మొదట్లో తడబడినా..**

లంకేయులు నిర్దేశించిన మోస్తారు లక్ష్యఛేదనలో అఫ్గాన్‌కు తొలి ఓవర్లోనే భారీషాక్ తగిలింది. ఆజట్టు ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ పరుగులేమీ చేయకుండానే ఔట్ అయ్యాడు. దిల్షాన్ మధుశంక అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో గుర్బాజ్‌ను బౌల్డ్ చేశాడు. స్కోర్‌బోర్డుపై పరుగులఖాతా తెరవడానికంటే ముందే ఆఫ్గాన్ వికెట్ల ఖాతా తెరిచింది. కానీ మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (57 బంతుల్లో 39, 4ఫోర్లు, 1సిక్సర్)కు జతకలిసిన రహ్మత్‌షా రెండో వవికెట్‌కు 73పరుగుల జోడించారు. లంకబౌలర్లు కవ్వించే బంతులు వేసినా అనవసర షాట్ల జోలికి పోకుండా ఇన్నింగ్స్‌ను నిర్మించారు. తొలి పవర్ ప్లేలో ఓవర్‌కు ఒకబౌండరీ చొప్పున రన్‌రేట్‌పడిపోకుండా ఆడిన ఈజోడీని మధుశంక విడదీశాడు. అతడు వేసిన 17వ ఓవర్లో షార్ట్‌బాల్‌ను ఆడబోయి థర్డ్‌మ్యాన్ వద్ద ఉన్న కరుణరత్నె చేతికి చిక్కాడు. జద్రాన్‌స్థానంలో వచ్చిన కెప్టెన్ హష్మతుల్లా షాహిది కూడా లంకబౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రహ్మత్‌షా -హష్మతుల్లా జోడీ అంతగా అనుభవం లేని లంక పేసర్లతోపాటు మహీశ్ తీక్షణ, ధనుంజయ డిసిల్వల స్పిన్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంది. మూడోవికెట్ నష్టానికి ఈఇద్దరు 58 పరుగులు భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 61బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసిన రహ్మతుల్లా ..కసున్ రజిత్ వేసిన 28వ ఓవర్‌లో ఆఖరిబంతికి కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 28ఓవర్‌లో 3వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసిన అఫ్గాన్‌మరో వికెట్ కోల్పోకుండా విజయం దిశగా దూసుకెళ్ళింది. అజ్మతుల్లా ఓమర్‌జయ్‌తో కలిసి కెప్టెన్ హష్మతుల్లా అఫ్ఘాన్‌ను విజయ తీరాలు చేర్చాడు.

## 'మహిళల పని గురించి మాట్లాడరే?: రాధికా గుప్తా

**ముంబై, అక్టోబరు 30:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాల్సి అవసరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తంచేసిన అభిప్రాయంపై దుమారం కొనసాగుతూనేఉంది. కొందరు వ్యాపార వేత్తలు ఆయనకు మద్దతుగా నిలవగా, మరికొందరు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. తాజాగా



ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ, మేనేజింగ్ డైరెక్టర్ రాధికా గుపాక్త దీనిపై స్పందించారు. భారత మహిళలు కొన్ని దశాబ్దాలుగా వారానికి 70 గంటల కంటే ఎక్కువే చాకిరీ చేస్తున్నా, దాని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదంటూ నారాయణ మూర్తి వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు. 'ఇళ్లు, ఆఫీసుల మధ్య ఎంతో మంది భారతీయ మహిళలు ఈ దేశాన్ని నిర్మించేందుకు, తర్వాతి తరాన్ని తయారు చేసేందుకు వారానికి 70 గంటల కంటే ఎంతో ఎక్కువ సమయమే పనిచేస్తున్నారు. కొన్ని యేళ్లు, దశాబ్దాలుగా ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయకుండా చిరునవ్వుతో ఓవర్‌టైమ్ చేస్తున్నారు. తమాషా ఏంటంటే, మా పని గురించి ట్విట్టర్‌లో ఎవరూ డిబేట్ చేయట్లేదు' అని రాధికా గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. రాధికా గుప్తా అభిప్రాయాన్ని పలువురు సిఇఒలు, నెటిజన్లు స్వాగతించారు. 'సరిగ్గా చెప్పారు. ప్రతి ఇంట్లో మొదటగా లేచి ఆఖరిగా తినేది అమ్మే. ఆఖరిగా నిద్రపోయేదీ అమ్మే. పితృస్వామ్య భావన నుంచి బయటపడనంత వరకు మహిళలు, పురుషుల మధ్య ఈ అసమానతలు తొలగిపోవు' అంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ నారాయణ మూర్తి పనిగంటలపై ఈ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ ప్రజలు ఎలాగైతే విరామం ఎరుగక పనిచేశారో, అదే తరహాలో దేశ యువత పనిచేయాలని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను నెటిజన్లు వ్యతిరేకించగా, కొందరు బాస్‌లు మాత్రం స్వాగతించారు.

# 'జి' మాజీ సిఇఒ గోయెంకాకు ఊరట..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** జీ ఎంటర్ టైన్ మెంట్ మాజీ ప్రమోటర్ పునీత్ గోయెంకాకు 'సెక్యూరిటీస్ అప్పిల్లేట్ ట్రిబ్యునల్'లో ఊరట లభించింది. జీ గ్రూప్ సహా సోనీతో విలీనం తర్వాత ఏర్పాటు కాబోయే సంస్థల్లో ఎలాంటి కీలక పదవులు చేపట్టొద్దంటూ గతంలో సెబి ఆయనను ఆదేశించింది. ఈ ఆదేశాలను తాజాగా ఎస్ఎటి పక్కన పెట్టింది. దీంతో గోయెంకా మళ్లీ జీ గ్రూప్‌లో కీలక బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జీ-సోనీ విలీనం తర్వాత ఏర్పాటయ్యే నూతన సంస్థకు ఎండి, సిఇఒగానూ వ్యవహరించేందుకు ఆయనకు ఎస్ఎటి అనుమతించింది.




జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు విలువ సోమవారం 1.24శాతం పెరిగి రూ.252.25 వద్ద ట్రేడవుతోంది. పునీత్ గోయెంకా, ఆయన తండ్రి, జీ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ ఛైర్మన్ సుభాష్ చంద్రపై సెబి జరుపుతున్న దర్యాప్తు మాత్రం కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీనికి ఇరువురూ సహకరించాలని ఆదేశించింది. సెబి ఆదేశాలను సవాల్ చేస్తూ గోయెంకా ఎస్ఎటిని ఆశ్రయించిన నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది. తమ పదవులను అడ్డం పెట్టుకొని జీ మీడియా సంస్థ నుంచి నిధులు మళ్లించారన్న ఆరోపణల నేపథ్యంలోనే గోయెంకా, సుభాష్ చంద్రపై సెబి చర్యలకు ఉపక్రమించింది. దీనిపై ఎనిమిది నెలల్లో విచారణను పూర్తి చేస్తామని ఆగస్టులో తెలిపింది, మరోవైపు గోయెంకా అభ్యర్థన మేరకు దీనిపై విచారణ జరిపిన ఎస్ఎటి తమ తీర్పును సెప్టెంబరు 27న రిజర్వ్ చేసి సోమవారం వెలువరించింది. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం అయ్యేందుకు 2021 డిసెంబరులోనే ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇరు కంపెనీల నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఆస్తులు, ప్రొడక్షన్ కార్యకలాపాలు, ప్రోగ్రామ్ లైబ్రరీలన్నీ కలిసిపోతాయని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. కానీ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కొంత జాప్యం జరుగుతూ వచ్చింది.

## ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో టెక్కీల నిరాశ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** 2023 ఐటి రంగంలో పెను మార్పులను సృష్టించింది. చాలా మంది కట్టుకున్న టెక్ కలలు వాస్తవ రూపందాల్చలేదు. ప్రస్తుతం దేశంలో నాన్‌టెక్నాలజీ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పెరుగుతున్నాయని జాబ్ పోర్ట్స్ సమాచారం ప్రకారం తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో దేశంలోని టాప్-10 టెక్ కంపెనీలు తమ ఉద్యోగుల వివరాలను అందించాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వీటిలో రూ.21.1 లక్షల మంది మొత్తం ఉద్యోగులు ఉండగా, సెప్టెంబరు చివరి నాటికి ఈ సంఖ్య 20.6 లక్షలకు క్షీణించింది. ఫలితంగా 51,744 మంది ఉద్యోగాలను కోల్పోయారు. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టెక్ మహీంద్రా, కాగ్నిజెంట్, ఎంఫాసిస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ కంపెనీలు 25యేళ్లలో మొదటిసారిగా ఏకకాలంలో ఉద్యోగుల పతనాన్ని నమోదు చేసినట్లు స్టాటిస్ట డేటా వెల్లడించింది. దీంతో ఈ యేడాది మొదటి అర్థభాగంలో ఐటి కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్యలు తగ్గిన తర్వాతవాస్త సంఖ్యలను పరిశీలిస్తే, టిసిఎస్ 6,06,985, విప్రో 2,44,707, టెక్ మహీంద్రా 1,50,604, ఎటిఐ మైండ్‌ట్రీ 85,532, కాగ్నిజెంట్ 3,45,600, ఇన్ఫోసిస్ 3,28,764, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2,21,139, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 22,842, ఎంఫసిస్ 33,771 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో టాప్ టెక్ కంపెనీలు రానున్న త్రైమాసికాల్లో నియామకాలను తగ్గిస్తామని ఇప్పటికే స్పష్టం చేశాయి. ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అయితే కంపెనీ క్యాంపస్ నియామకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విప్రో ఇప్పటికే ఇచ్చిన ఆఫర్లను నిలుపుకునే ప్రయత్నంలో కొత్త ఆఫర్లను నిలిపివేసింది.

## వచ్చే నెల స్టాక్ మార్కెట్లకు సెలవులు ఇవే..

**ముంబై, అక్టోబరు 30:** నవంబరు 2023లో దేశీయ స్టాక్ మార్కెట్లు మొత్తం 10 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. అలాగే దీపావళి సందర్భంగా ముహురత్ ట్రేడింగ్ కూడా ఈ నెలలోనే ఉండడం విశేషం. దేశంలోని ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు ఇఎస్ఇ, ఎన్ఎస్ఇలు. ఇవి నవంబరు నెలలో సాధారణ సెలవు దినాలతో పాటు పండుగ సెలవుల కారణంగా దాదాపు 10 రోజుల పాటు మూతపడనున్నాయి. ఈ క్రమంలో ముందుగా నవంబరు 14న దీపావళి బలిప్రతిపాదం సందర్భంగా, గురునానక్ జయంతి కారణంగా నవంబరు 27న దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు క్లోజ్ అవుతాయి. ఈ క్రమంలోనే దీపావళి బలిప్రతిపాదానికి ముందు నవంబర్ 12న ఆదివారం రోజున సాయంత్రం 6 నుంచి 7.15 వరకు ప్రత్యేకంగా ఒక గంట ట్రేడింగ్ కోసం తెరవబడతాయి. మొత్తంగా నవంబరు నెలలో సెలవులను పరిశీలిస్తే, నవంబరు 4 శనివారం, నవంబరు 5 ఆదివారం, నవంబరు 11 శనివారం, నవంబరు 12 ఆదివారం, నవంబరు 14 దీపావళి, నవంబరు 18 శనివారం, నవంబరు 19 ఆదివారం, నవంబరు 25 శనివారం, నవంబరు 26 ఆదివారం, నవంబరు 27 గురునానక్ జయంతి సందర్భంగా దేశీయ స్టాక్ మార్కెట్లు పనిచేయవు. ప్రస్తుతం



అనేక మంది మార్కెట్లోకి కొత్త ఇన్వెస్టర్లు వచ్చినందుకున వారికి ముహురత్ ట్రేడింగ్ అంటే ఏమిటో తెలియదు. దీపావళితో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవుతుందని భారతీయుల నమ్మకం. అందుకే ఈ రోజున ట్రేడింగ్ చేయడం మంచిని చూకూరుస్తుందని, అదృష్టాన్ని తెచ్చి పెడుతుందని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అందుకే నవంబరు 12న సాయంత్రం 6 నుంచి 7.15 గంటల వరకు మార్కెట్లు గంట పాటు ట్రేడింగ్ కొనసాగిస్తాయి. ఈ సమయంలో 15 నిమిషాల ప్రీఓపెనింగ్ ట్రేడ్ కూడా ఉంటుంది. ఈ సమయంలో పెట్టుబడిదారులు ఈక్విటీలతో పాటు, ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది.

## ఎయు స్మాల్ ఫైనాన్స్‌లో ఫిన్‌కేర్ విలీనం!

**ముంబై, అక్టోబరు 30:** స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్ఎఫ్‌బి) రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏయూ ఎస్ఎఫ్‌బిలో ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి విలీనం కానుంది. అన్ని అనుమతులు లభిస్తే 2024 ఫిబ్రవరి 1 నుంచి విలీనం అమల్లోకి రానుంది. ఇది పూర్తిగా షేరు ఆధారిత విలీన ఒప్పందం. తాజా పరిణామం నేపథ్యంలో ఫిన్‌కేర్ రూ.625 కోట్ల ప్రతిపాదిత ఐపిఒ నిలిచిపోనుంది. విలీన ఒప్పంద నిబంధనల ప్రకారం ఫిన్‌కేర్‌లో ఉన్న ప్రతి 2వేల షేర్లకుగానూ ఏయూలో 579 షేర్లు వాటాదారులకు లభిస్తాయి. ఈ ప్రక్రియ పూర్తయితే, ఫిన్‌కేర్ వాటాదారులకు ఏయూలో 9.9శాతం వాటా లభిస్తుంది. ఈ విలీన ఒప్పందానికి ఇరు సంస్థల వాటాదారులతో పాటు ఆర్‌బిఐ, 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)' నుంచి అనుమతిరావాల్సి ఉంది. అలాగే ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి ప్రమోటర్లు రూ.700 కోట్ల మూలధనాన్నీ అందచేయాల్సి ఉంటుంది. విలీనం తర్వాత ఫిన్‌కేర్ ఉద్యోగులంతా తమ సంస్థలో భాగమవుతారని ఏయూ ఎస్ఎఫ్‌బి వెల్లడించింది.




అలాగే ఫిన్‌కేర్ ఎండీ, సిఇఒ ఏయూ డిప్యూటీ సిఇఒగా వ్యవహరిస్తారు. ఫిన్‌కేర్ బోర్డు డైరెక్టర్ దివ్య సెహగల్ ఏయూ బోర్డులో చేరతారు. డిజిటల్-ఫస్ట్ ఎస్ఎఫ్‌బిగా పేరొందిన ఫిన్‌కేర్ వివిధ రకాలడిపాజిట్, అసెట్ ఉత్పత్తులను అందిస్తోంది. దీనికి దాదాపు 54 లక్షల మంది కస్టమర్లున్నారు. ఈసంస్థ అందిస్తున్న మైక్రోఫైనాన్స్ లోన్లలో 93.6శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండడం విశేషం. తమ డిపాజిట్లు రూ.9,543 కోట్లుగా, మంజూరు చేసిన రుణాల విలువ రూ.10,541 కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 30:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు రాణించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు రాణించాయి. సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 63,885.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైచివరికి 329.85 పాయింట్లు లాభపడి 64,112.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.65 పాయింట్లు పెరిగి 19,140.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, కోటక్‌మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐవంటి షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, మారుతిసుజుకి, యాక్సిస్ బ్యాంకు, ఎంఅండ్‌ఎం, ఐటిసి, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అంబానీ నయా బిజినెస్ ప్లాన్..

**ముంబై, అక్టోబరు 30:** ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్న అంబానీ ఆన్‌లైన్ రిటైల్, ఫైనాన్షియల్ రంగాల్లో తన కంపెనీ వ్యాపార ప్రయోజనాలను విస్తరించడంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే భారత దేశపు రూ.1.33 లక్షల కోట్ల క్రెడిట్ కార్డు వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. దీనిలో భాగంగా కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ గ్రూప్ పెద్ద అడుగు వేస్తోంది. దేశీయ రూపే నెట్‌వర్క్‌లో రెండు క్రెడిట్ కార్డులను ప్రారంభించేందుకు రిలయన్స్ భారత దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. 'రిలయన్స్ ఎస్‌బిఐ కార్డు' పేరుతో ఇవి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. ఇవి రిలయన్స్ కస్టమర్లకు ప్రత్యేకమైన ప్రయోజనాలను ఈ కార్డులు అందిస్తాయి. వీటిలో రిలయన్స్ రిటైల్ కోసం వోచర్‌లు, అలాగే రిలయన్స్ గ్రూప్‌లోని జియోమార్ట్, ఎజియో, అర్బన్ లాడర్, ట్రెండ్స్‌పై డిస్కౌంట్స్ అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం దేశంలో వెస్టన్ క్రెడిట్ కార్డు వినియోగం కల్చర్ వేగంగా విస్తరిస్తోంది. గత యేడాది దేశంలో డెబిట్ కార్డు ట్రాన్సాక్షన్లు రూ.53వేల కోట్ల విలువైనవి జరగ్గా, క్రెడిట్ కార్డు చెల్లింపులు ఏకంగా 1,33,000 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. దీంతో ఇంతపెద్ద క్రెడిట్ కార్డు మార్కెట్లోకి అడుగుపెట్టాలని రిలయన్స్ అధినేత నిర్ణయించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.